

నేటి దినపత్రిక

# సూర్య

శనివారం
16 డిసెంబరు
2023
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల


బాస్ కోసం భజన చేశారు.. నియోజవకర్గంలో పార్టీ కోసం నియంతలా పని చేశారు.. కానీ బాస్ ఆశీస్సులు అందలేదు.. చిట్టచివరగా బాస్ చూడాలని ఆయన ఆనందించాలని విపక్ష ఎమ్మెల్యేపై అసెంబ్లీలో దాడి కూడా చేశారు.. కానీ అయ్యో పాపం.. బాస్ గుర్తించలేదు.. ఇక మీ సేవలు చాలు అన్నారు.. రిటర్న్ గిఫ్ట్‌గా కొత్త ఇన్‌ఛార్జిని ఇచ్చారు... చిట్టచివరగా ఆ విపక్ష ఎమ్మెల్యేపై గెలుపు కోసం ఓ మంత్రిని స్థాన చలనం చేయగా దాడి చేసిన వారికి స్థానమే లేకుండా చేయడంతో సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు రాజకీయ జీవితానికి శాశ్వతంగా తెరపడినట్లు అయ్యింది. ఇదే సమయంలో టిడిపిలో తిరుగులేని నేతగా ఉన్న స్వామి హ్యాట్రిక్‌కు అడ్డుకట్ట వేసేందుకే ఈ మార్పును వైకాపా చేపట్టినట్లు స్పష్టమవుతుంది.

# పాపం.. బాస్ గుర్తించలేదే!!

మా నాయకుడికి జగనన్న రిటర్న్ గిఫ్ట్‌గా ఇదేనా?

ఎన్ని చేసినా ఫలించని టిజెఆర్ ప్రయత్నాలు

అధిష్ఠానం నిర్ణయంతో షాక్‌లో టిజెఆర్, అనుచరగణం

ఎమ్మెల్యే స్వామి టార్గెట్‌గా ఎస్సీ నియోకజవర్గాల ఇన్‌ఛార్జిల మార్పు

అసెంబ్లీలో విపక్షం హోదాలో స్వామి దూకుడికి నాడే కంగుతిన్న వైకాపా

స్వామికి హ్యాట్రిక్ దక్కకుండా ఎస్ఎన్‌పాడు నుంచి కొండెపి వరకు వ్యూహం

సూర్యప్రతినిధి, ఒంగోలు



ప్రకాశం జిల్లాలో నియోజకవర్గాల ఇన్‌ఛార్జిల మార్పుతో సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు పరిస్థితి అడకత్తెరలో పోకచక్కలా మారింది. సుధాకర్‌బాబు గెలిచినప్పటి నుంచి నియోజకవర్గం ప్రజల కోసం కంటే ఆయన స్వలాభం కోసం ఎక్కుగా పాకులా డారనే విమర్శలు సొంత పార్టీ వర్గీయులే మొదలుపెట్టారు. ఆయన పరిధిలో తాము పని చేయలేమని స్థానిక నాయకులు తిరుగుబాటు ఎగురవేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇటీవల జరిగిన నియోజకవర్గ సమీక్షలో కూడా టిజెఆర్ వర్గం, అతని వ్యతిరేక వర్గం బాహాబాహీకి దిగారు. నియోజకవ్గంలో తొలి నుంచి అవినీతి, అక్రమాలు తారా స్థాయిలో జరిగినా స్థానిక ఎమ్మెల్యేగా సుధాకర్ వాటిని అడ్డుకట్ట వేయడంలో పూర్తి స్థాయిలో విఫలమయ్యారు. సొంత పార్టీతో పాటు అధికార వర్గాలలో కూడా ఎమ్మెల్యే సుధాకర్, ఆయన అనుచరులపై వ్యతిరేక భావనలు తారాస్థాయికి చేరాయి. ఈ క్రమంలో మిగతా 3లో



చిరకాల మిత్రులు, సహచర పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నికైన ఎనుముల రేవంత్‌రెడ్డిని శుక్రవారం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.





## 'యువగళం'లో లోకేష్‌ను కలసిన ఉగ్ర

పామూరు, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రలో యలమంచిలి నియోజకవర్గంలో జరుగుతున్న పాదయాత్రలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి యువగళం పాదయాత్రకు మద్దతు తెలియజేశారు.

# నియంతృత్వ ధోరణికి నిదర్శనం జగన్

పిల్లల భవిష్యత్తుకు అంగన్‌వాడీలు బాటలు

ఎన్నికల హామీలను విస్మరించిన వైసిపి

వెంటనే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

అంగన్‌వాడీల సమ్మెకు టిడిపి మద్దతు

తెదేపా బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, మేజర్ న్యూస్: అంగన్‌వాడీల ఉద్యమాన్ని అణచివేసేలా వైసిపి ప్రభుత్వం వ్యవహరించడం వైసిపి నిరంకుశ వైఖరికి, నియంత పాలనకు ప్రత్యేక్ష నిదర్శనం అని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు గత నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవ డం దారుణం అన్నారు. ఎన్నికల సమయంలో అమలు కాని హామీలు ఇచ్చి ఇప్పుడు నియంతృత్వ ధోరణి అవలంబిస్తుందని మండిపడ్డారు. అంగన్‌వాడీల సమ్మెకు ఎమ్మెల్యే ఏలూరి మద్దతు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ బాధ్యత మరచి నాలుగున్నర సంవత్సరాలుగా ప్రజల భావ ప్రకటన, స్వేచ్ఛ హరించి, కేసులతో వేధిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని అంగన్వాడీ ఉద్యోగులు తమ న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారం కోసం గత 3 రోజులుగా ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం వారి డిమాండ్స్ పరిశీలించకుండా వారి ఉద్యమాలను అణచివేసే ధోరణిలో ఆలోచించడం దారుణం అన్నారు. జగన్ ప్రభుత్వం మిగతా 3లో



12లో...

## ప్రభుత్వం దిగి రావాల్సిందే

ఒంగోలులో నల్లచీరలు ధరించి నిరసన

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

తాళాలు పగులగొట్టిన వారిపై చర్యలు చేపట్టాలి

నాల్గో రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె



## సమాజ సేవలో ఆర్యవైశ్యులు ముందుండాలి

మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములును ఆదర్శంగా తీసుకోవాలి

ముండ్లమూరులో పొట్టిశ్రీరాములు బస్సు షెల్టర్ ప్రారంభోత్సవంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు

12లో...



7లో...

## గిద్దలూరులో వైసిపికి భారీ షాక్

గిద్దలూరు తెదేపాలోకి వలసల సునామి

తెదేపాలోకి చేరిన యడవల్లి సర్పంచ్, ఉప సర్పంచ్, ఆరుగురు వార్డు మెంబర్లు

వైసీపీకి గుడ్‌బై చెప్పిన గుడిమెట్ల సర్పంచ్, మాజీ ఎంపిపి

# శ్రీ పొట్టి శ్రీరాములు పోరాటం, ఆశయ సాధన తోనే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది: జిల్లా కలెక్టర్






బాపట్ల మేజర్న్యూస్ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. పొట్టి శ్రీరాములు 71 వ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం స్థానిక బాపట్ల పట్టణం లోని శ్రీ పొట్టి శ్రీరాములు ప్రాంతీయ వైద్యశాలలో జరిగింది. వైద్యశాల ఆవరణలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి స్థానిక కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పుష్పమాలలతో జిల్లా కలెక్టర్ ఘన నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడటానికి మూల కారకులు పొట్టి శ్రీరాములేనని జిల్లా కలెక్టర్ అన్నారు. అంటరానితనం నివారణ కొరకు పొట్టి శ్రీరాములు ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ జి.రవీందర్, బిసి సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారి బి.అర్జునరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఎస్.విజయమ్మ, మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్, పర్యవేక్షకులు రమేష్, అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగంతో ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు**

బాపట్ల టౌన్ మేజర్ న్యూస్ అమరజీవి పొట్టి పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి సందర్భంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆదేశానుసారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి నందు గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఆ మహానుభావుడి స్మృతి కి నివాళులర్పించడం జరిగినది. ఈ సందర్భంగా బాపట్ల తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శీను మాట్లాడుతూ ఈ మహనీయుడు ప్రాణ త్యాగంతో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. .ఈ కార్యక్రమంలో ఫారిద్ మస్తాన్, కొల్లూరి వెంకట్రావ్, అంద్రేయ,బుర్లే రామ సుబ్బారావు,సూరగని శేఖర్, ఉప్పాల కృష్ణ గౌడ్, ధార అశోక్,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల నందు**

డా. ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల లో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం శుక్రవారము 15 డిసెంబర్ జరిగింది. కార్య క్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వై. రాధా, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు, అనంతరం అసోసియేట్ డీన్ డాక్టర్ వై. రాధా ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన పోరాటాన్ని సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమాన్ని కలశాల ఎన్. ఎస్. ఎస్ విభాగం ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డా. విమల, డా. బ్లెస్సి సాగర్ నిర్వహించారు. ఈ కార్ర్యమానికి కళాశా ల బోధనా , బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఆంధ్ర పిత అమరజీవి పొట్టి శ్రీరాములు: బైసాని అశోక్**

బాపట్ల రూరల్ మేజర్ న్యూస్ శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం వెదుళ్ళపల్లి బేతపూడి ఆధ్వర్యంలో ఆంధ్రపిత శ్రీ అమరజీవి పొట్టి శ్రీరాములు 71 వ వర్ధంతి సందర్భం గా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఆర్యవైశ్య సంఘం సభ్యులు . ఈ సందర్భంగా శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం వెదుళ్ళపల్లి, బేతపూడి ప్రధాన కార్యదర్శి బైసాని అశోక్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు త్యాగాలను స్మరించుకుంటూ నేటి తరం మహనీయుడు ఆశయాలను కొనసాగిం చాలన్నారు. ఈ కార్యక్ర మంలో అధ్యక్షులు చంద్రపాటి రాంబా బు,ఉపాధ్య క్షులు కాళ్లేపల్లి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి మామిడి హనుమత్ ప్రసాద్ , ట్రెజరర్ చీదెళ్ళ సుభాష్ చంద్రబోస్, తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా అమరజీవి వర్ధంతి వేడుకలు.**

వేమూరు(భట్టిప్రోలు),మేజర్ న్యూస్: భాషా ప్రయోక్త రాష్ట్రాలలో భాగంగా, తెలుగు వారికోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని అశువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొలిశెట్టి ప్రభాకర రావు,మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నంబూరు గాంధీ,తాళ్లూరు శ్రీనివాసరావు,కె శివశంకర్,కనకలక్ష్మి సుబ్బారావు,అత్తోట శీను,దుంపా గణేష్,వేణు,గోనుగుంట్ల మురళి,నంబూరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**కర్లపాలెంలో...**

కర్లపాలెం ,మేజర్ న్యూస్ .కర్లపాలెం వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు గారి 71వ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కల్యాణ మండపం ప్రాంగణంలోని శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు స్మృతిసేవా పరిరక్షణ సమితి మండల అధ్యక్షుడు బొలిశెట్టి రాంబాబు, మండల సెక్రటరీ కోడూరి చంద్రశేఖరరావు,వాసవీక్లబ్. ట్రెజరర్ యం.గోపి వాసవీ క్లబ్ మాజి అధ్యక్షులు కె.రామకృ ష్ణారావు,టి. విజయ్కుమార్, పి.సోమశేఖర రావు.క్వీన్స్ క్లబ్ ట్రెజరర్ యం.రాజేశ్వరి,ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఎస్.కే శవరావు,ఎన్.మణికంఠ,టి.హేమంత్ పాల్గొన్నారు.

**దేశాన్ని ఏకీకృతం చేసిన పటేల్**

బాపట్ల టౌన్ మేజర్న్యూస్ పటేల్ 73 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో బాపట్ల పట్టణం పటేల్ నగర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఫోరమ్ ఫర్ బెటర్ కార్యదర్శి పిసి సాయిబాబు మాట్లాడుతూ స్వతంత్ర భారత నిర్మాణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ అద్వితీయమైన పాత్ర పోషించారు.దేశ సమైక్యతకు సమగ్రతకు పాటుబడిన వారిలో అగ్రగన్యుడు పటేల్. స్వదేశీ సంస్థానాలను విలీనం చేసిన ఉక్కుమనిషి పటేల్. స్వాతంత్రోద్యమంలోని అన్ని కీలక ఘట్టాలలో ప్రముఖ పాత్ర పోషించారు. బర్దోలి ఉద్యమంతో బ్రిటిష్ ప్రభుత్వాన్ని బెంబేలెత్తించారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, పోస్ట్ మాస్టర్ రాంబాబు, పురపాలక ప్రాథమిక పాఠశాల హ్ చ్ ఎం సునీత, ఉపాధ్యాయులు లక్ష్మీ సుజాత, సాంబయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

**తర్లుపాడులో...**

మండలంలోని లక్ష్మక్క పల్లి గ్రామంమండల ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయుడు కే వి జగన్ బాబు ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలను ఘనంగా శుక్రవారం నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.వి జగన్ బాబు మాట్లాడుతూ తెలుగు బాషా ప్రయుక్త రాష్ట్రం మైన మన రాష్ట్రానికి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంగా నామకరణం చేయాలని పట్టుదలతో 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి ప్రత్యేక రాష్ట్రంగా ఆయన బలిదానంతో ఏర్పడిందే ఆంధ్ర రాష్ట్రమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.వి జగన్ బాబు, ఉపాధ్యాయుడు ఎస్.కె షుకూర్, విద్యార్థులు పాల్గొన్నారు.






# ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసిన తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం నాయకుడు

బాపట్ల టౌన్,మేజర్ న్యూస్: విద్యార్థులకు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు మొవ్వ శరత్ చంద్ర, టిఎన్ఎస్ఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థులకి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని బాపట్ల జిల్లా టి ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు మొవ్వ శరత్ చంద్ర ఆధ్వర్యంలో బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ కి వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద ఫిర్యాదు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా మొవ్వ శరత్ చంద్ర మాట్లాడుతూ నాడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే విద్యార్థులందరికి ఎంత ఖర్చైనా భరిస్తాను. మీ పిల్లలు డాక్టర్, ఇంజినీర్ ఇలా ఏది కావాలన్నా చదువుకోమనండి చదివించే పూచి నాది. విద్యార్థులందరికి మేనమామ గా ఉండి వారి పూర్తి బాధ్యత నేను తీసుకుంటానని నాడు ప్రతిపక్ష నేత




జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో హామీలు ఇచ్చారు. తీరా అధాకారంలోకి వచ్చే సరికి మాట తప్పి మడమ తిప్పడంతో పాటు కంసమామగా మారి విద్యార్థులను నట్టేట ముంచారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు పూర్తి చేయకపోగా ఉన్నత చదువులకు గత ప్రభుత్వాలు అమలు చేసిన పథకాలను సైతం నీరుగార్చారు. గడిచిన నాలుగున్నరేళ్లుగా విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టించారు. నాణ్యమైన విద్య దొరకక విద్యార్థులందరూ పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. ఒక వైపు పాఠశాలలు మూసివేత, మరో వైపు ఉపాధ్యాయుల కొరత, ఇంకో వైపు పనికి రాని బైజూస్ లో అవినీతి మోతతో విద్యా వ్యవస్థను అథమ స్థాయికి చేర్చారు. అందుకే గడిచిన నాలుగున్నరేళ్లల్లో దాదాపు 7.50 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి తరలిపోయారు. దాదాపు 120కి పైగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇవి జగన్ రెడ్డి హత్యలు కాదా?

నీ అబద్ధపు హామీలకు సమాధానం ఉందా? ఉదాహణకు కొన్ని

**అమ్మ ఒడి**

హామీ:- రాష్ట్రంలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అందరికి రూ.15వేలు ఇస్తానని హా మీ.

అమలు:- అధికారంలోకి వచ్చాక 82 లక్షల మంది విద్యార్థులుంటే కేవలం 40 లక్షల మందికి మాత్రమే అమలు. అది కూడా రూ.15వేల నుంచి రూ.13వేలకు కుదింపు.

**ఫీజ్ రీయంబర్స్ మెంట్**

హామీ:- విద్యార్థులకు ఉన్నత చదువులకు ఎంతైనా ఉచితంగా చదివిస్తాను. ఉదాహరణకు లక్ష నుంచి లక్షన్నర వరకు అయినా భరిస్తాను.

అమలు:- గత ప్రభుత్వం 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్ మెంట్ అము చేస్తే ఈ ప్రభుత్వం కేవలం 9 లక్షల మందికి మాత్రమే అమలు చేస్తుంది. అది కూడా ఏడాదికి 4 విడతల వారీగా అమలు చేస్తున్నారు. ఇంకా 2 విడతలు బకాయిలు పెట్టారు. ఒక్కో విద్యార్థికి ఏడాదికి రూ. 9 వేలకు మించి ఇవ్వలేదు. పైపెచ్చు పీజీ విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్ మెంట్ రద్దు చేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల కు ఉన్నత చదువులను దూరం చేశారు.

అంతే కాకుండా నాడు నేడు పేరుతో రంగులు కొట్టి రూ.3వేల దోచుకున్నారు. విద్యా కానుకను అడ్డం పెట్టుకొని విద్యార్థుకు ఇచ్చే బూట్లు, స్కూల్ డ్రస్ ల్లోను అవినీతికి పాల్పడ్డారు. విశ్వవిద్యాలయాలను వైసీపీ కార్యాలయాలుగా మార్చారు. ప్రతి పథకంలోను మోసపు, అబద్ధపు హామీలతో విద్యార్థులందరికి నమ్మక ద్రోహం చేశారు. అందుకే నేడు ప్రతి ఒక్క విద్యార్థి నిన్ను మేమెందుకు నమ్మాలి జగన్ అని నినదిస్తున్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లలో జగన్మోహన్ రెడ్డి మీద ఫిర్యాదు చేసేందుకు విద్యార్థి లోకమంతా కదిలి వస్తుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్ల మెం టరీ టిఎన్ఎస్ఎఫ్ ప్రదాన కార్యదర్శి యనుముల రాంబా బు,పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ సెక్రటరీ పరిశా గోపి,మోక్షజ్ఞ,పునీత్ చౌదరి, ముళ్ళ పూడి సందీప్,సాయి, సుజీవ్ ,సురేష్ పాల్గొన్నారు.

## కొత్త రకం శనగ విత్తనాలను రైతులకు అందించాలి

### జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సమావేశంలో కలెక్టర్ అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలోని పరిస్థితులకు తగినట్లుగా కొత్త రకం శనగ విత్తనాలను శాస్త్రవేత్తల సూచనల మేరకు రైతులకు అందించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్ర వారం ఆయన అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సమావేశం ప్రకాశం భవనంలో జరిగింది. జె.బి-11 రకానికి ప్రత్యామ్నాయంగా ఎన్.బి. ఈ.జి-776 రకం విత్తనాలను వినియోగించవచ్చని, శనగ పంటలో ఎక్కువగా వచ్చే ఎండు తెగులును ఈ రకం విత్తనాలు తట్టుకుంటాయని శాస్త్రవేత్తలు ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే కాబూలీ రకం అయిన ఎన్.బి.ఈ.జీ.-119 రకం విత్తనాలు కూడా అధిక దిగుబడిని ఇస్తాయని వారు చెప్పగా, రైతులకు వీటి గురించి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ దిశగా అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందిం చాలని ఆయన స్పష్టం చేశారు. సి.సి.ఆర్.సి. కార్డుల జారీ విషయంలో నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ జె.డి. బేబీరాణి, జిల్లా మత్స్య శాఖ అధికారి చంద్ర శేఖర్ రెడ్డి, ఆత్మ పి.డి. అన్నపూర్ణ, మార్క్ ఫెడ్ డి.ఎం. హరికృష్ణ, ఏ.పి. సీడ్స్ డి.ఎం. సుమలత, ఏ.పి.ఎం.ఐ.పి. పి.డి. పి.వి.రమణ, మార్కెటింగ్ ఏ.డి. ఉపేంద్ర, నాబార్డు డి.డి.ఎం. రవికుమార్, పౌర సరఫరాల సంస్థ డి.ఎం. గ్లోరియా, ప్రకృతి వ్యవసాయ డి.పి.ఎం. సుభాషిణి, వ్యవసాయ శాఖ ఏ.డి.లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఏపీలో పిఎం మాతృ వందన యోజన పథకం బలోపేతానికి చర్యలేవి....?

### - పార్లమెంట్‌లో ఒంగోలు ఎంపి మాగుంట ప్రశ్న



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో పిఎం మాతృ వందన యోజన పథకం బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. పథకం క్రింద ప్రయోజనం పొందిన లబ్ధిదారులు, 2020-21లో కేటాయించిన నిధులు, పథక బలోపేతానికి తీసుకుంటున్న చర్యల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖామంత్రి స్మృతి జుబిన్ ఇరానీ వివరణ ఇచ్చారు. 18 సంవత్సరాల 7 నెలల నుండి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యస్.సి.లు, యస్.టిలు, దివ్యాంగులు, బి.పి.యల్. రేషన్ కార్డుదారులు, జాతీయ ఉపాధి హామీ పథకకార్డు దారులు, అంగన్వాడి టీచర్లు సహాయ కులు, పి.యం.జన ఆరోగ్యయోజన, కిసాన్ సమ్మాన్‌నిధి క్రింద లబ్ధిదా రులు, జాతీయ ఆహార భద్రత రేషన్ కార్డుదారులు ప్రధాన్ మంత్రి మాతృ వందన యోజన పథకం క్రింద అర్హులని తెలిపారు. ఈ పథకం క్రింద ప్రారంభం నుండి 02-12-2023వరకు రూ.14,428 కోట్లు (కేంద్రం రాష్ట్రాల వాటాలు) 3.21కోట్ల మందికి ప్రసూతి ప్రయోజనం మంజూరు చేయబడిం దని తెలిపారు. ఈపథకం ప్రారంభం నుండి 02-12-2023 వరకు ఆంధ్ర ప్రదేశ్‌లో 17,40,553 మంది లబ్ధి పొందగా, ప్రకాశం జిల్లాలో 83,777 లబ్ధి పొందారని, 2021-22లో రాష్ట్రంలో గర్భిణులు రూ.17,70,67,000 ప్రసూతి ప్రయోజనం పొందగా, ప్రకాశం జిల్లాలో రూ.84,65,000పొందారని తెలి పారు. పుట్టుకకు ముందే లింగ నిర్ధారణను నిరుత్సాహ పరచుటకు, ఆడ పిల్లలను ప్రోత్సహించుటకు, ఈ పథకం క్రింద అర్హత కలిగిన వారందరు సహాయం పొందుటకు అన్ని మాధ్యమాలు, ప్రద ర్శనలు, ప్రత్యేక ప్రచారాలు, కమ్యూనిటీ కార్యక్రమాలతో పాటు పలు కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్‌లో అమలుచేస్తుందని కేంద్రమంత్రి తెలియజేశారు.

## పార్లమెంట్‌ను కాపాడలేని మోడీ దేశ సరిహద్దులను ఎలా కాపాడుతాడు...?

### పార్లమెంట్‌పై దాడి బాధ్యులను కఠినంగా శిక్షించాలి

### మీడియాతో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్:దేశ పార్లమెంట్‌ను కాపాడలేని మోడీ దేశ సరిహద్దులను ఎలా కాపాడు తారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఈదా సుధా కర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం ఒంగోలులోని డిసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో భారత పార్లమెంట్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండి ంచారు. ఈ సందర్భంగా ఈదా మాట్లాడుతూ భారతదేశ ప్రజలు ఎంతో ప్రతిష్టాత్మకంగా పవిత్రంగా భావించే పార్లమెంట్‌పై దాడి హేయమైన చర్య అన్నారు. ఇది దేశం మీద జరిగిన దాడిగా ప్రజలు భావిస్తున్నారన్నారు. ఆ ఆగంతుకులకు ప్రవేశం కల్పించిన బీజేపీ పార్టీ మైసూర్ ఎంపిని పార్లమెంట్ నుండి బహిష్కరించాలన్నారు. అతనిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ దాడికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్, పీసీసీ సభ్యులు రసూల్, కొప్పోలు సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు దేవిరెడ్డి ఆదినారాయణ, సుదర్శి రవి ,మనసం ప్రసన్నరాజు, తెలగలపూడి బుజ్జి,ఉంగరాల శ్రీను, సామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

## పాపం.. బాస్ గుర్తించలేదే!!

**మొదటి పేజీ తరువాయి** ఏదో రకంగా 2024 ఎన్నికల్లో సంతనూతల పాడు నుంచి పోటీ చేయాలని భావించిన ఎమ్మెల్యే సుధాకర్‌బాబుకు తన స్థానాన్ని పదిలం చేసుకునేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. అందులో భాగంగా పార్టీ అధినేతను ప్రసన్నం చేసుకునేందుకు అష్టకష్టాలు పడ్డారు కానీ ఫలితం దక్కలేదు. ఇదే సమయంలో నియోజకవర్గంలో నియంత పాలనగా మారి అతని అనుచరగణం చేసిన దాష్టీకాలపై వైకాపా అధిష్టానం కూడా విస్తుపోయింది. అప్పటికీ పరిస్థితి చక్కబడకపోవడంతో ఎమ్మెల్యే సుధాకర్‌బాబు అసెంబ్లీలో విపక్ష పార్టీకి చెందిన కొండెపి ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామిపై వైకాపా అధినాయకుడి దృష్టిలో పడాలని ఏకంగా అసెంబ్లీలో దాడి చేశారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా పరిస్థితిలో మార్పు కలగకపోగా ఊహించని విధంగా వైకాపా అధిష్టానం సుధాకర్‌బాబుకు షాక్ ఇచ్చి సంతనూతలపాడు ఇన్‌చార్జ్‌గా మంత్రి మేరుగ నాగార్జునను నియమించింది.

**టార్గెట్ స్వామి ...** జిల్లాలో ఎస్సీ నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లను వైకాపా అధిష్టానం మార్చేందుకు ముఖ్యకారణం కొండపి ఎమ్మెల్యే స్వామి విజయాన్ని అడ్డుకట్ట వేసేందుకేలా కనిపిస్తుంది. కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టనున్నారని అన్ని సర్వేలతో పాటు కొండపి ప్రజలు కూడా ఒక నిర్ణయానికి వచ్చేశారు. కొండపిలో వైకాపా పరిస్థితి పూర్తిగా దిగజారిపోయింది. వైకాపా అధిష్టానం ఇన్‌చార్జ్‌లను మార్చిన కొండపిలో స్వామిని ఢీకొనడం సాధ్యం కాదని స్పష్టమైంది. ఈ క్రమంలో స్వామిని ఢీకొనాలంటే బలమైన నాయకుడితో పాటు అధికార హోదా ఉన్న వ్యక్తిని నియమించాలని భావించిన అధిష్టానం మంత్రి సురేష్‌బాబును కొండపి వైకాపా ఇన్‌ఛార్జిగా నియమించింది. ఇదే సమయంలో స్వామి ఎన్నికల సమయంలో ఆర్థికంగా, సామాజికంగా సహకారం ఒంగోలు, కొండపితో పాటు సంతనూతలపాడు నియోజవర్గాల నుంచి అందుతుంది. ఈ సహకారాన్ని అడ్డగించేందుకు ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబు ఆ మేరకు బలం లేకపోవడం కారణం. ఎస్ఎన్‌పాడులోను మరో బలమైన నాయకుడిని ఏర్పాటు చేస్తే రాజకీయంగా ఒంగోలు, ఎస్ఎన్‌పాడు, కొండపిలో వైకాపాకు బలమైన నాయకత్వం కలిగి స్వామి సహకారానికి అడ్డుకట్టపడుతుందని భావించడంతోనే మంత్రి మేరుగ నాగార్జునను ఎస్ఎన్‌పాడు నుంచి బరిలో దించారు. కేవలం స్వామి అసెంబ్లీలో విపక్షపాత్రను ఉన్నతంగా పోషించడంతో పాటు కొండపి నియోజకవర్గంలో మంచి జనాదరణ కలిగిన నేతగా పేరుపొంది హ్యాట్రిక్ సాధించకుండా ఉండేలా వైకాపా అధిష్టానం నాయకత్వ మార్పుతో వ్యూహం రచిస్తోంది.

## నియంతృత్వ ధోరణికి నిదర్శనం జగన్

**మొదటి పేజీ తరువాయి** నిరంకుశంతో కూడిన నియంత పాలన కొనసాగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ.10,500 గౌరవ వేతనం ఇచ్చేవారని, తరువాత వచ్చిన వైసిపి ప్రభుత్వం వెయ్యి మాత్రమే పెంచి చేతులు దులుపుకుందన్నారు. జగన్‌రెడ్డి పాదయాత్రలో అంగన్‌వాడీ ఉద్యో గులకు ఎన్నో వాగ్దానాలు ఇచ్చారని, వాటిని ఎందుకు అమలు పరచలేదన్నారు. నేడు ఆందోళన విరమించి విధులలో చేరకపోతే విధుల నుండి తొలగిస్తామని బెదిరించడం, వాలంటీర్లను అంగన్వాడీ కేంద్రాలు తెరమని చెప్పడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు తీర్చాల్సిన భాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అది విస్మరించి అణచివేత ధోరణిని అవలంభిస్తున్నారన్నారు. అంగన్వాడీ కార్యకర్త అనుమాయమ్మను ట్రాక్టర్తో తొక్కించి చంపిన పాపం జగన్‌రెడ్డిదే అన్నారు. వేధింపులు తట్టుకోలేక అంగన్వాడీ కార్యకర్తలు ఆత్మహత్యా యత్నం చేయడం వంటి ఘటనలు జగన్ నిరంకుశ పాలనకు ప్రత్యేక్ష సాక్ష్యం అన్నారు. తెలంగాణ కంటే ఎక్కువ జీతం ఇస్తానని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే వారిని పోలీసుల లాఠీలతో కొట్టించారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నందుకు, జీతాలు పెంచమని అంగన్వాడీ ఉద్యోగులు కోరడం జగన్ తప్పుగా కనిపిస్తుందా అని ప్రశ్నిం చారు. ఉద్యోగ భధ్రత కల్పించాలని, కనీస వేతనాలు చెల్లించాలని, పెన్షన్, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ, గ్రాడ్యూవిటి అమలు చేయాలని 4 సంవత్సరాలుగా కోరుతున్నా ప్రభుత్వం పెడ చెవిన పెడుతూనే ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూవిటి రిటైర్మెంట్ జెని ఫిట్ 5 లక్షల రూపాయలు, వేతనంలో సగం ఫించన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు అన్నీ సంక్షేమ పథకాలను అమలు పరచాలని వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

ఒంగోలు, మేజర్‌న్యూస్: అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతీ ఒక్కరూ స్మరించుకోవాలని భారతీయ జనతా పార్టీ ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్యయాదవ్ అన్నారు. 71వ వర్ధంతి సందర్భంగా నగరంలోని సీవీఎన్ రీడింగ్ రూం సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూల దండలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం యోగయ్య యాదవ్ మాట్లాడారు. తదుపరి బిజెపి అసెంబ్లీ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ఆయన పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి ఒంగోలు పార్లమెంట్ కన్వీనర్ సెగ్గెం శ్రీనివాసరావు, 3వ మండల అధ్యక్షులు గుజ్జుల రంగనాథ్, ఐటీ సెల్ జిల్లా కన్వీనర్ గుర్రం సత్యనారాయణ, కనమాల రాఘవులు, రాంబాబు, కాటా రాధాకృష్ణ మూర్తి, తిరుమల, 4వ మండల అధ్యక్షులు తిరుమల శెట్టి శ్రీరాములు, గుర్రం శ్రీనివాసరావు, పెట్లరి ప్రసాదరావు, అరవింద, గుప్తా, సుభాని, తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక చింతనలో సమాజం ఉండాలి

పామూరు, మేజర్‌న్యూస్: దైనందిన జీవితంలో అనేక సమస్యలు రుగ్మత లతో బాధపడుతున్న నేటి పరిస్థితులలో ప్రజానీకం వారి మతానుసారం ఆధ్యాత్మికపరమైన భావాలను పెంపొందించుకున్నప్పుడు సమాజం ఎంతో బాగుపడుతుందని ప్రముఖ పారిశ్రామికవేత్త, కోటపాటి జనార్ధనరావు అన్నారు. పట్టణంలోని నడి ఒడ్డున వెలసి ఉన్న శ్రీహరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో మాలలు ధరించిన అయ్యప్ప స్వాములకు శుక్రవారం అన్నదానాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావాలను పెంపొందించేందుకుగాను పట్టణంలోని నడి ఒడ్డున అయ్యప్ప స్వామి దేవస్థానం నిర్మించడం చాలా అభినందనీయం అని అందుకు తగిన విధంగానే ప్రతి ఏడాది భక్తులు మాలలు ధరించి భక్తి భావాలను పెంపొందించుకుంటున్నారన్నారు. అయ్యప్పస్వామి దేవస్థానం లో ప్రతి ఏడాది మంచినీటితో పాటు శాశ్విత అన్నదాన కార్యక్రమానికి సహకరించడం పట్ల దేవస్థానంలో కోటపాటి జనార్ధన రావు ఆయన తల్లి కోటపాటి విశాలక్ష్మమ్మ లను దేవస్థానం కమిటీ శాలువాలతో ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ గుత్తి వెంకటరాజా, ఐ టీడీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ మార్నేని రామకృష్ణ, మాజీ సర్పంచ్ కావేటి సుబ్బయ్య, కోటపాటి రాజా, గుర్రాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తీరంలో మహిళ మృతదేహం కలకలం

### అనుమానస్పద స్థితిలో వివాహిత మృతి

### చెంచుపాపాయిపాలెంకు చెందిన వివాహితగా పోలీసులు గుర్తింపు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని ఈతముక్కల గ్రామానికి చెందిన వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల సమాచారం ప్రకారం ఈత ముక్కల చెంచు పాపాయిపాలెం గ్రామానికి చెందిన కొండూరి రమణమ్మ (33) భర్త జాలయ్య. స్థానికంగా అనురాధ హేచరీలో పనిచేస్తూ జీవనం సాగిస్తూ ఉంది. ఆమెకు ఇద్దరు పిల్లలు. సుమారు నాలుగు సంవత్సరాల క్రిందట భర్త మృతి చెందినట్లు తెలిసింది. ప్రతిరోజు ఇంటి వద్ద నుండి హేచరీకి వెళ్లి తిరిగి ఇంటికి వస్తూ ఉంటాది. అయితే ఈనెల 12వ తేదీ యధా ప్రకారం పని నిమిత్తం తమ ఇంటి వద్ద నుండి పనికి వెళ్లి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు కొత్తపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అప్పటినుండి తల్లిదండ్రులు ఆమె కోసం వెతకడం ప్రారంభించారు. ఎక్కడ కనిపించలేదు. శుక్రవారం మధ్యాహ్నం గొర్రెలు కాపరులు తమ జీవాలను మేపు కొనుచుండగా రాజుపాలెం, చెంచు పాపాయపాలెం మధ్యలో బీచ్ వద్ద దుర్గంధం రావడంతో గొర్రె కాపరులు అటువైపు వెళ్లి చూడగా మృతదేహం కనిపించింది. వెంటనే సమాచారాన్ని స్థానికులకు తెలియ పరిచారు. స్థానికులు సమాచారాన్ని పోలీసులు తెలియజేశారు. కొత్తపట్నం ఎస్సై సాంబశివరావు మృతదేహం లభ్యమైన విషయాన్ని జిల్లా అధికారులకు తెలియపరిచారు. దీంతో ఏఎస్‌పి, డిఎస్‌పి నారాయణస్వామి రెడ్డి రెండో పట్టణ సీఐ జగదీష్ హుటాహుటిన సంఘ టనా స్థలానికి వెళ్లి పరిస్థితి సమీక్షించారు. మృతదేహం వద్ద తీవ్ర దుర్గంధం వెలువడటంతో స్థానికులు వెళ్లడానికి కూడా కొంత ఇబ్బందులు పడ్డారు. ఎట్టకేలకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రెండవ పట్టణ సీఐ జగదీష్ తెలిపారు.

## దోమల మందు కూడా కొట్టే నాథుడు లేడు

### జనచైతన్య యాత్ర బృందం ఎదుట ఇందిరమ్మ కాలనీవాసులు ఆవేదన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జనచైతన్య యాత్ర శుక్రవారంతో 62వ రోజుకు చేరుకుంది. స్థానిక నాయకులు నరసింహారావు, రాజేంద్రల ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా జనచైతన్య యాత్ర 62వ రోజు ఒంగోలులోని 9వ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో పర్యటించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ఇప్పటివరకు మన ప్రాంతంలో అనేక సమస్యలను గుర్తించామని, రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో తప్పకుండా పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి గోవింద్ కోమలి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమ్మెకు సంఘీభావం తెలిపిన మాజీ ఎంపీపీ



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూని యన్ ( సిఐటియు) ఆధ్వర్యంలో కనీస వేతనాలు పెంపుదల చేయాలని, సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని, తదితర సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె జరుగుతున్నది. అందులో భాగంగా వేమూరు నియోజకవర్గం కొల్లూరు మండలం కొల్లూరు జరుగుచున్న సమ్మె లోపాల్గొని సంఘీభావం తెలిపిన టీడీపి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మాజీఎంపీపీకనగాల మధుసూధన్ ప్రసాద్ఈ జరుగుతున్న అంగణవాడి వర్కర్స్ సమ్మె కు మద్దతుగా 10000.రు సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో కొల్లూరు మండలం తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్త లు పాలుగొన్నారు.

**కార్యకర్తకు ఆర్థిక సాయం చేస్తున్న తెలుగు యువత కనగాల**



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలం కిష్కింధ పాలెం గ్రామం తెలుగు దే శం పార్టీ కార్యకర్త అయిన కొక్కిలిగడ్డ.పరిశుద్ధరావు గ్రా నైట్ వర్క్ చేస్తూ ఉండగా ప్రమాదం జరిగి ఎడమ కాలు కి ఆపరేషన్ జరిగి ఇంటి దగ్గర రెస్ట్ తీసుకుం టున్నారు వారిని ఈ రోజు పరామర్శించి ఆర్థిక సహాయం అంది ంచినలిటీడీపీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి మరియు కొల్లూరు మండల మాజీ ఎం.పి.పి డా.శ్రీ కనగాల మధుసూధన్ ప్రసాద్ ఈ కార్యక్రమంలో వేమూ రు నియోజకవర్గం కొల్లూరు మండలం కిష్కింధ పాలెం గ్రామ టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నా రు.

## మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని గూడవల్లి గ్రామానికి చెందిన కేసన నాగమల్లేశ్వరి అనారోగ్యం తో మృతి చెందింది. ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేదని తెలుసుకున్న రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆయన సొంత నిధుల నుండి ఆమె మట్టి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం గ్రామ టిడిపి నాయకులకు అందచేయగా. శుక్రవారం టిడిపి నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరంకి సాంబశివరావు, తాతా సీతయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు వీరంకి వెంకట శివ, ఉప సర్పంచ్ పాగోలు కోటేశ్వరరావు, కేసన సత్యనారాయణ, వడ్లమూడి రమణ, ఉయ్యూరు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పట్టేం



రేపల్లె, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి గా పట్టణానికి చెందిన పట్టేం శ్రీనివాసరావు ను నియమించారు. నీ సందర్భంగా పట్టేం మాట్లాడుతూ తనను నియమి ంచిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తన పేరును సిఫార్సు చేసిన రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారా వుకు చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గంజి చిరంజీవి కి ధన్యవాదాలు తెలిపా రు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవి అప్పగించినందు కు ప్రతి చేనేత కార్మికుల సమస్యను పరిష్కరించడంలో తన వంతు తానుగా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# అధికారులకు వణుకు పుట్టిస్తున్న కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అన్నారు. బాపట్ల పట్టణంలోని పొట్టి శ్రీరాములు ప్రాంతీయ వైద్యశాలను జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి కలిసి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఓపీ విభాగం, ఆరోగ్యశ్రీ సేవలతోపాటు ప్రతి విభాగాన్ని ఆయన పరిశీలించారు. ప్రతిరోజు సగటున 700ల ఓపిలు నమోదు అవుతున్నాయని వైద్యాధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వైద్యం నిమ్మితం వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడారు. ఏ ప్రాంతం నుంచి వచ్చారు. ఏ రోగంతో బాధపడుతున్నారంటూ ఆరా తీశారు. ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యం అందుతుందా అంటూ వారికి పలు ప్రశ్నలు వేసి సమాధానం రాబట్టారు. ల్యాబ్ విభాగంలో రక్త పరీక్షల సేకరణ, డెంగ్యూ, మలేరియా పరీక్షలు, ఇతర ప్రధానమైన రక్త పరీక్షలు, యంత్రాల పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సగటున 68 రక్త నమూనాలు పరిశీలిస్తున్నామని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఔషధాల నిల్వ కేంద్రం, ఔషధాల పంపిణీ విభాగం, ప్రసూతి వార్డును పరిశీలించారు. ప్రసూతి వార్డును పరిశీలించారు. గర్భిణులు, కాన్పులతో శిశువుల జననాలు, ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వైద్యశాలలో అందుతున్న సేవలు, వసతి సౌకర్యాలపై బాలింతలతో మాట్లాడారు. వారికి జనని సురక్ష పథకం కింద నగదు పంపిణీ చేయాలన్నారు.ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో 24 గంటలపాటు ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్యాధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలన్నారు. రోగుల సంఖ్య ఆధారంగా వైద్యశాలకు అవసరమైన ఔషధాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు ఔషధాల నిల్వలను పరిశీలించి ఇండెంట్ ద్వారా తెప్పించుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ఔషధాల విభాగం నుంచి సరఫరాలో కొరత ఏర్పడితే అత్యవసరమైనవి కొనుగోలు చేసుకోవాలని వైద్య అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. వైద్య కళాశాల నిర్మాణంతో బాపట్ల జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుతుందని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. 500 పడకలతో జిల్లా వైద్యశాల, వైద్య కళాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. కనీసం 50% మంది వైద్యాధికారులు పనిచేసే ప్రాంతంలోనే నివాసముండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కలెక్టర్ వెంట బాపట్ల ఆర్డిఓ జి రవీందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఎస్ విజయమ్మ, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి వెంకటేశ్వర్లు, వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధార్థ పాల్గొన్నారు.

# తక్షణమే ఎ. పి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయాలి



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చీకటి ఒప్పందంతో హడావిడిగా పేదప్రజలను ఇబ్బందిపాలు చేసేందుకు ప్రవేశపెట్టిన ఎ. పి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్- 27/2023ను తక్షణమే రద్దు చేయాలని బాపట్ల బార్ అసోసియేషన్ ఏకగ్రీవంగా తీర్మానించింది. స్థానిక బాపట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఎ. పి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్- 27/2023పై నిర్వహించిన సమీక్షా సమావేశానికి బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమా లీలాకృష్ణ అధ్యక్షత వహించారు. సమావేశంలో సీనియర్ న్యాయవాదులు పులిపాక రఘురామ్, నల్లమోతు సుబ్బారావు, నందనవనం ప్రసాదరావు, విన్నకోట సత్య ప్రసాద్, జడ్. భాషా, రామినేని వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ ఇమ్మడిశెట్టి బాలకృష్ణలతోపాటు పలువురు సీనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు ముక్తకంఠంతో ప్రజలందరినీ కలుపుకొని వివిధ రూపాలలో నిరసనలు తెలియజేస్తూ ఎ. పి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్- 27/2023 రద్దు చేసే వరకు పోరాటాలు సాగిద్దామని సూచించారు. సమావేశంలో అందరి సలహాలు, సూచనలు తీసుకున్న అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమా లీలాకృష్ణ మాట్లాడుతూ న్యాయవాదులు అందించిన సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకున్న అనంతరం కార్యవర్గ సభ్యులందరితో చర్చించి ప్రజలందరి భాగస్వామ్యంతో ఈ నెల 18వ తేదీ సోమవారం నుండి 22వ తేదీ శుక్రవారం వరకు కోర్టు విధులను బహిష్కరించి పోరాటాన్ని ఎ. పి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్- 27/2023 రద్దు చేసే వరకు సాధిస్తామని తెలిపారు. సమావేశంలో కార్యవర్గ ఉపాధ్యక్షుడు బిల్లా కమల్ కుమార్ మాట్లాడుతూ సమావేశానికి హాజరైన న్యాయవాదులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అంగన్వాడి వర్కర్లకు గతంలో ఇచ్చిన హామీల ను అమలు చేయాలని మాత్రమే తాము కోరుతున్నామని సిఐటియు నాయకులు అగస్టీన్ పేర్కొన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలంటూ చేపట్టిన దీక్షలుశుక్రవారంతో నాలుగో రోజుకు చేరాయి.నాలుగో రోజు దీక్షలో నల్ల వస్త్రాలు ధరించి మీసం తెలియజేశారు.ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకుండా అంగన్వాడీలపై నియంతృత్వం పోకడలు అవలంబిస్తుందని విమర్శించారు.ఉపాధ్యాయులు లేకుండా పాఠశాలను, డ్రైవర్ లేకుండా ఆర్టీసీ బస్సులను ప్రభుత్వం నడపగలుగుతుందా అని ప్రశ్నించారు.ప్రభుత్వం అహంకార ధోర ణి అని న్యాయమైన అంగన్వాడీ వర్కర్ల సమస్యల పరిష్కారానికి చొరవ చూపా లని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ మం డల అధ్యక్షురాలు బసవమ్మ అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.శుక్రవారం అంగ ్న్వాడీ కార్యకర్తలకు తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు మద్దతు ప్రకటించారు.వారితోపాటు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయ బాబు, జనసేన పార్టీ నియోజకవర్గ సమ న్వయ కర్త ఊసా రాజేష్,చావలి గ్రామ సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు, ధర్మేంద్ర, దోప్పలపూడి సుధాకర్ లున్నారు. సాయంత్రం ర్యాలీగా వెళ్లి ఎంపీడీవో కు కు వినతిపత్రం అందించారు.

# షాపింగ్ మాల్స్ తో గ్రామాలు అభివృద్ధి చెందుతాయి: మోపిదేవి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాలు త్వరలో పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందుతాయని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. స్థానిక మెయిన్ రోడ్ లో జడ్పిటిసి సభ్యులు మరివాడ వెంకట పావని ప్రసాదులు నూతనంగా ఏర్పాటు చేసిన హనీ షాపింగ్ మాల్స్ ను శుక్రవారం రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ దంపతులు ప్రారంభించారు. ముందుగా రాజ్యసభ సభ్యులు వెంకటరమణ దంపతులకు వేద పండితులు చేత పూర్ణకుంభ తో స్వాగతం పలికారు. అనంతరం షాపింగ్ మాల్స్ లో పూజా కార్యక్రమం నిర్వహించి జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యముతో, పదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ఆలోచనతో మరి వాడ వెంకట శివ ప్రసాద్ హనీ షాపింగ్ మాల్స్ ను ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. జడ్పిటిసి గా మండల ప్రజలకు సేవలు అందిస్తూ, వ్యాపారంతో పదిమందికి ఉద్యోగ అవకాశం కల్పించటం చాలా సంతోషం. గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న మరివాడ వెంకట శివ ప్రసాద్ దంపతులను మోపిదేవి వెంకటరమణ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, ప్రముఖ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చూపకపోతే ప్రభుత్వానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు: సిఐటియూ



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ ఆవరణలో ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయకపోతే ప్రభుత్వాలుకి తగ్గినా మూల్యం చెల్లించుకోక తప్పదని నిరసనగా రోడ్డు మీద మానవహారం కనీస వేతనాలు అమలుచేయాలి, పని ఒత్తిడి తగ్గించాలని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధనకార్యదర్శి కె.ధనలక్ష్మి డిమాండ్ జిల్లా వ్యాప్తంగా వచ్చినా ఆశవర్కర్స్ పాత బస్ స్టాండ్ వద్దా రెండో రోజూ ధర్నా మానవహారంగా నిలబడి నిరసన తెలిపారు పెద్ద సంఖ్యలో హాజరైన ఆశా వర్కర్లు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ధనలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంకి కింద్ర ఉన్నా సామాన్య వర్కర్స్ సమస్యలు పట్టడం లేదు,కనీస ఎన్నికల వెళ్ళయనా పట్టించుకోకపోతే ఆశ వర్కర్స్ గా చూస్తూ ఊరకోబోమని ప్రభుత్వాని హెచ్చరించారు,రాష్ట్రంలో కింద స్థాయి వరకు వెళ్లి ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల సమస్యలును రాష్ట్రప్రభుత్వం పట్టించుకోకుం డా నిర్లక్ష్యంగా వ్యవహరించటం సిగ్గుచేటు అన్నారు, తీవ్రమైనటువంటి పని ఒత్తిడి పెరుగుతూ అనేక చోట్ల ఆశావర్కర్లు అనారోగ్యాలు పాలవుతున్నారు, కనీసవేతనాలు అమలు చేయడం లేదు,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా 60 సంవత్సరాలు దాటిన తర్వాత వట్టి చేత్తో ఇళ్లకు పంపుతున్నారు, ప్రమాదంలో ఎవరైనా చనిపోతే ఎటువంటి ఇన్సూరెన్స్ ,ఎక్స్‌గ్రేషియా ఇవ్వటం లేదు,కుటుంబానికి భద్రత చూపించడం లేదు,ఆశా వర్కర్లకు సెలవులు లేవు అనే నెపంతో కక్ష సాధింపుకు పాల్పడుతున్నారు,కేంద్ర ప్రభుత్వ పథకంలో పనిచేస్తున్న ఆశావర్కర్లకు సరైన భద్రత సదుపాయాలు కల్పించకుండా,ప్రభుత్వ ఉద్యోగులు అనే నెపంతో రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కూడా అమలు చేయడం లేదు అన్నారు,ఈ ధర్నాలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ మహిళల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని వెంటనే ఆశ వర్కర్లను పిలిచి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఆశావ ర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు డి ధనలక్ష్మి, జిల్లా సీఐటీయూ జిల్లా అద్యక్షుడు సిహెచ్.మణి లాల్,జిల్లా ప్రధనకార్యదర్శి సిహెచ్. మజుందర్ లు నాయకులు వి.వెంకటేశ్వ రమ్మ,వాణి, శాంతకుమారి, దుర్గ,ఆశాజ్యోతి ఏసమ్మ, బుజ్జి,నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయిలో ఎగ్జిబిషన్ ప్రదర్శన



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లటూరు నందు శుక్రవారం పాఠశాల స్థాయి శాస్త్ర ఎక్స్పో ప్రారంభించబడినది.ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె అరుణకుమారి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ జాతి ప్రగతిలో విజ్ఞాన శాస్త్రం ప్రాముఖ్యత విడదీయ లేనిదని,నేటి మన అధునాతన సౌకర్యాలన్ని విజ్ఞాన శాస్త్ర ఫలాలని ప్రతివారు గ్రహించి ప్రగతి పథంలో నడవాలని విద్యార్థులకు ఉద్బోధించారు. కార్యక్రమంలో ఎక్సహిబిట్స్ జడ్జి గా(అంబటి జాకోబు పెసరలంక జిల్లా పరిషత్ పాఠశాల సైన్స్ టీచర్ భట్టిప్రోలు మండల్ సైన్స్ ఎక్సపోనోడల్ ఇంచార్జి ) వ్యవహరించారు.ఎక్సపో కన్వీనర్ రెడ్డీ సుధాకర్(సీనియర్ సైన్స్ టీచర్)మరియు కోఆర్డినేటర్లుగా గుర్రం మురళి,కె శివరామకృష్ణ వ్యవహరించారు.ప్రతిభ చూపిన బాల బాలికలకు బహుమతులు ఇచ్చి ప్రోత్సహించారు. కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఎక్స్పో న్యూటన్ రెండవ గమన నియమాన్ని తెలియజేసే రాకెట్ లాంచ్ ప్రయోగం,పెరిస్కోప్,మానవ మూత్రపిండాలలో రక్తం వడగట్టబడి మూత్రం తయారవుట,గుండెలు రక్తప్రసరణను తెలియజేసే ప్రయోగం 3ఆర్ రూల్స్ ను సూచించే ప్రాజెక్ట్,యాసిడ్ వర్షాలు,ప్రత్యామ్నాయ ఇంధన వనరుల పరికరాలు ప్రముఖంగా చూపరులను ఆకర్షించాయి.

## శక్తి వనరుల వినియోగానికి వినియోగదారులు మారాలి



నగరం, మేజర్న్యూస్ : ప్రకృతిలో పుష్కలంగా లభ్యమయ్యే పునరుద్ధరింపదగిన శక్తి వనరుల వినియోగానికి ప్రతి వినియోగదారులు మారాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్థానిక ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీరు ఎండి నాగుల్మీరా అన్నారు. స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో జాతీయ శక్తి పరిరక్షణ దినోత్సవం కళాశాల భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. నాగుల్మీరా మాట్లాడుతూ ఎలాంటి విద్యుత్ పరికరాలు వినియోగిస్తే తక్కువ విద్యుత్ వాడుకోవచ్చో విద్యార్థులకు వివరించారు. సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ అవసరమైన విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు విద్యార్థులు బాధ్యత తీసికోవాలని, అవసరంలేని విద్యుత్ వినియోగాన్ని ఆఫ్చేసి శక్తి పరిరక్షణలో పాలుపంచుకోవాలన్నారు. అనంతరం నాగుల్మీరాను కళాశాల సిబ్బంది సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల భౌతిక శాస్త్ర విభాధిపతి డాక్టర్ పంచుమర్తి శ్రీనివాసరావు, అధ్యాపకులు వెంకటేశ్వరరావు, సారధి, కామేష్, మోహిని, శ్రీదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టం అంచనాలుపై సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్



బాపట్ల, మేజర్న్యూస్: బాపట్ల జిల్లాలో తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటనష్ట అంచనాలు ఈనెల18వ తేదీ లోగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుండి వ్యవసాయ శాఖ, రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులతో పంట నష్టం అంచనాలు,ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల,గృహ నిర్మాణాలు తదితరు అంశాలపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల తుఫానుకు దెబ్బతిన్న పంటల నష్టాల అంచనాలను త్వరతిగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారులకు చెప్పారు. ఈనెల18 నాటికి తయారు చేసిన పంట నష్టం వివరాలు సచివాలయాల్లో ప్రదర్శిం చేయాలన్నారు. పంటనష్ట వివరాలపై రైతుల నుండి వచ్చిన అభ్యంతరాలు ఈనెల26 నాటికి పరిష్కరిం చేయాలన్నారు.జిల్లాలో గృహ నిర్మాణాలు వేగవంతం గా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో వేమూరు, భట్టిప్రో లు, అమృత లూరుగృహ నిర్మాణాల పురోగతి లో మండలాల ఎంపీడీఓ ల పనితీరు బాగా లేదని కలెక్టర్ హెచ్చరించారు. గృహ నిర్మాణాల పనుల పురోగతి పై నిర్లక్ష్యం చేసే అధికారులకు సంజాయిషీ నోటిసులు ఇవ్వాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ను కలెక్టర్ ఆదేశించారు. చీరాల మున్సిపాలిటీలో అర్బన్ హౌసింగ్ పనుల్లో కమిషన్ పనితీరు బాగా లేదన్నారు. జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలని పంచాయతీ రాజ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పనులు పూర్తి చేసిన భవనాలు వెంటనే సంబంధిత శాఖలకు అప్పగించాల న్నారు. జిల్లాలో ఓటర్లు నమోదు, తొలగింపులు, చేర్పులు కొరకు వచ్చిన అర్జీలను ఈనెల25 తేదీ నాటికి విచారణ చేసి పరిష్కరించేయాలన్నారు. ఇ.వి.ఎం మిషన్స్ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ శ్రీధర్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్ ,గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్,పంచాయతీ రాజ్ ఎస్.ఇ హరి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యకు నిలయం సావిత్రమ్మ స్కూలు



రేపల్లె, మేజర్న్యూస్: విద్యకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ జగనన్న అమలుపరుస్తున్న సంస్కరణలకు మహానటి సావిత్రమ్మ స్కూల్ ఆదర్శంగా నిలిచిందని ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు శుక్రవారం రేపల్లె మండలం, వడ్డివారిపాలెంలో మహానటి సావిత్రి స్థాపించిన శ్రీమతి సావిత్రి గణేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించిన మహానటి సావిత్రి 88 వ జయంత్యుత్సవాలకు కొమ్మినేని పాల్గొని మాట్లాడుతూ విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలుపరుస్తున్న సంస్కరణలన్నీ శ్రీమతి సావిత్రి గణేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కనిపిస్తున్నాయన్నారు. మౌలిక వసతులు కల్పన, పరిసరాలు పరిశుభ్రత, క్రమశిక్షణతో కూడిన మెరుగైన విద్య, ఆరోగ్యకరమైన వాతావరణం చూస్తుంటే విద్యాపరంగా జగనన్న కలలకు నిలయంగా ఈ పాఠశాల ఆదర్శంగా నిలుస్తుందన్నారు. హైస్కూల్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ఆయన అభినందించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల హైస్కూల్ సిబ్బందిని, ప్రధానోపాధ్యాయురాలిని కొమ్మినేని అభినందించారు. కార్పొరేట్ స్థాయికి మించి పాఠశాల నిర్వహణ ఉందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, మహానటి సావిత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి కొమ్మినేని ఘన నివాళులర్పించారు. పాఠశాల అభివృద్ధికి దోహదపడుతున్న పూర్వ విద్యార్థులను, టీచర్స్ ను కొమ్మినేని శ్రీనివాసరావు చేతుల మీదుగా మహానటి సావిత్రి కళాపీఠం ఘనంగా సత్కరించింది. పాఠశాల ప్రధానోపాధ్యాయిని మాధవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హైస్కూల్ టీచర్స్ బృందం , మహానటి సావిత్రి కళాపీఠం కొమ్మినేనిని గజమాలతో ఘనంగా సన్మానించారు. కళాపీఠం జ్ఞాపికను బహూకరించారు . ఈ కార్యక్రమంలో కొమ్మినేని చేతుల మీదుగా సత్కారం పొందిన వారిలో ఏపీ మీడియా అకాడమీ సెక్రటరీ బాలగంగాధర్ తిలక్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని మాధవి, సుజాత టీచర్, గ్రామ ప్రథమ పౌరులు వడ్డి సునీత - శ్రీనివాసరావు దంపతులు, వడ్డి లక్ష్మోజి , వడ్డి హనుమంత రావు, తులం రమణ (చంటి) పూర్వ విద్యార్థులు గరిగపాటి అంకమ్మ, కేసన తిరుపతి వెంకయ్య, వారి మిత్ర బృందం, సీనియర్ జర్నలిస్టులు సింహాద్రి కృష్ణ ప్రసాద్, లేబాక నాగేశ్వరావు, సాక్షి సుబ్బారావు, లోవరాజు పెద్ద ఎత్తున గ్రామస్తులు , విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యా

## మహిళకు బియ్యం పంపిణీ



కర్లపాలెం, మేజర్న్యూస్: కర్లపాలెం ముస్లిం పెద్దల సహకారంతో కర్లపాలెం ఎం వి రాజుపాలెం లోని ఒక నిరు పేద కుటుంబానికి 10 కేజీల బియ్యంను పెద్దలు అందజేశారు. ప్రతి శుక్రవారం పెద్దల సహకారంతో పేదలకు సహాయం చేయడమే లక్ష్యంగా పెట్టుకొన్నామని గ్రామ పెద్ద , ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాషా తెలిపారు.ఈ కార్యక్రమంలో షేక్ ఇబ్రహీం ,హైదరాబాద్ వలి ,షేక్ హబీబ్ ,షేక్ రియాజ్ ,షేక్ జిలాని ,షేక్ బహదూర్ బాష పాల్గొన్నారు.

## క్రిస్మస్ ముఖ్య ఉద్దేశ్యం సహాయం అందించడమే



కర్లపాలెం, మేజర్న్యూస్: నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుము అనే బైబిల్ వాక్యాన్ని బట్టి ఇతరులకు సహాయం చేయడమే నిజమైన క్రిస్మస్ అని రెవరెండ్ వి .ఇమాన్యుల్ తెలియజేశారు. కర్లపాలెం మండలం నర్రావారిపాలెం పెనుయేలు ప్రార్థన మందిరంలో ఏర్పాటుచేసిన దైవ సేవకుల సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం జరిగాయి. ఈ సందర్భంగా ఇమాన్యువల్ మాట్లాడుతూ లోకంలో ఉన్న పాపమును అంతం చేయడానికి ఏసుప్రభు ఈ లోకంలో జన్మించాడని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పెనుయేలు ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు కాగిత డేవిడ్, దైవ సేవకులు, విశ్వాసులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు లేనిది తెలుగుదేశం పార్టీ లేదు: రామకృష్ణ



చెరుకుపల్లి, మేజర్న్యూస్: కార్యకర్తలకు కోసమే పుట్టిన పార్టీ తెలుగుదేశం కార్యకర్తలు లేనిదే టిడిపి లేదని ఆ పార్టీ మండల అధ్యక్షులు మల్లాది రామకృష్ణ అన్నారు. మండలంలోని గుళ్లపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ షాబుద్దీన్, నడింపల్లి గ్రామానికి చెందిన గుమ్మడి నిర్మల టిడిపి కార్యకర్తలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి నుండి ఇన్సూరెన్స్ ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున నాలుగు లక్షల రూపాయలను తెలుగుదేశం పార్టీ మంజూరు చేసింది. రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మండల టిడిపి నాయకులు వారి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ ఇచ్చిన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కార్యకర్తలకు రోడ్డు ప్రమాదాలు జరిగి మరణం సంభవిస్తే ఆ కార్యకర్త సంబంధించిన కుటుంబం అనాధలు కాకూడదు అనే లక్ష్యంతో మన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముందుచూపుతో 100 రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు అనుకోకుండా ప్రమాదం జరిగి మరణం సంభవిస్తే రెండు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వారి కుటుంబ సభ్యులకు చేరుతుందని ఆయన తెలిపారు. కార్యకర్తల క్షేమం కోసం నిరంతరం తెలుగుదేశం పార్టీ కృషి చేస్తూ ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు కాటూరి నాగేశ్వరరావు, మండల పార్టీ కార్యదర్శి మున్నా, గోగునేని వసుంధర, కందుల వెంకటేశ్వరరావు, సొంటి సుబ్బయ్య, శివారెడ్డి గురుస్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నగరం, మేజర్న్యూస్ : నేడు అనగా శనివారం 33/11 కెవి నగరం విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి వచ్చే 11 కెవి ఫీడర్ మంమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని స్థానిక అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎండి నాగుల్మీరా శుక్రవారం తెలిపారు. ఫలితంగా నగరం మండలంలోని నగరం, ఘూలివారిపాలెం, కారంకివారి పాలెం గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపిచేయనున్నామన్నారు.

## అంగన్వాడీల న్యాయమైన కోరికలను ప్రభుత్వం పరిష్కరించాలి



భట్టిప్రోలు,మేజర్న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం భే షజాలకు పోకుండా అంగన్వాడీల న్యాయమైన కోర్కెలను పరిశీలించి ఆమోదించాలని,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మెకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,స్థానిక టిడిపి నాయకులు,కార్యకర్తలతో కలిసి శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఈ సంద్భంగా సాయిబాబా మాట్లాడుతూ మాట తప్పను మడమ తిప్పను అనే ఈ జగన్మోహన్ రెడ్డి అధికారం వచ్చాక మాట తప్పడం మడమ తిప్పడం అలవాటయిపోయిందని సాయిబాబా అన్నారు. జగన్ రెడ్డి మాటల మనిషే గానీ,చేతల మనిషి కాదని అంగన్ వాడీ కేంద్రాల నిర్వహణ,సిబ్బందితో వ్యవహరిస్తున్న తీరే అందుకు నిదర్శనమన్నారు. ఈ జగన్మోహన్ రెడ్డి కాదా అని ఆయన ప్రశ్నించారు.అనంతరం సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో పురవీధులలో అంగన్వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. తదనంతరం తాసిల్దార్ ధూళిపూడి వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జి సుధాకర్,మురుగుడు సత్యనారాయణ, గోళ్ళ నాగరాజులు పాల్గొనగ,సంఘీభావం తెలిపిన వారిలో గ్రామ తెలుగు దేశంపార్టీ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వ రరావు, సయ్యద్ సిరాజుద్దీన్,మండల మాజీ వైస్ ఎంపీపీ యడ్ల జయశీలరావు,మాజీ మండలపార్టీ కన్వీనర్ యర్రం శెట్టి కరుణ శ్రీనివాసరావు,డొక్కు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# బాధలు తెలుసుకుంటూ..భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ

## - ముస్లిం కాలనీల్లో జోరుగా ఇంటూరి నాగేశ్వరరావు ప్రచారం - మినీ మేనిఫెస్టో వివరిస్తూ కరపత్రాలు పంపిణీ







కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు చేపట్టిన బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం కందుకూరు నియోజకవర్గంలో జోరుగా సాగుతోంది. పట్టణంలోని 6వ వార్డు సుందరయ్య నగర్, విక్కిరాలపేట రోడ్డు ప్రాంతాలలో శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. కందుకూరు పట్టణంలో ప్రధానంగా ముస్లిం కాలనీల్లో పది రోజుల నుంచి నాగేశ్వరరావు కలియ తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. పార్టీ మినీ మేనిఫెస్టోను వివరించే కార్యక్రమమే అయినప్పటికీ దానికి సంబంధించిన కరపత్రాలు పంచడంతోపాటు ప్రజల సమస్యలు బాధలు తెలుసుకోవడానికి నాగేశ్వరరావు ఎక్కువగా ప్రాధాన్యతనిస్తున్నారు. నాలుగున్నరేళ్ల వైసిపి పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను ఓపికగా వింటున్నారు. చిన్న చిన్న సమస్యలపై అక్కడికక్కడే అధికారులతో ఫోన్లో మాట్లాడి వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తుండడంతో ముస్లిం కుటుంబాలు హర్షం వ్యక్తంచేశాయి. నాగేశ్వరరావు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముస్లింల కోసం అమలు చేసిన పథకాలను వివరించారు. చంద్రబాబు తీసుకొచ్చిన దుల్హన్ పథకం, పేద ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. అధిక శాతం ముస్లింలు నమ్మి ఓటేస్తే, వారిని నిలువునా మోసం చేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డి ది అన్నారు. రాబోయే ఎన్నికల్లో తనకు అవకాశం కల్పిస్తే, కందుకూరు ప్రాంతాన్ని రోల్ మోడల్ గా చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.

**తాగునీటి సమస్యపై ఆవేదన...**

నాలుగు రోజులుగా సుందరయ్య నగర్ కు తాగునీటి సరఫరా చేయడం లేదని, తద్వారా అనేక ఇబ్బందులు పడుతున్నామని పలువురు మహిళలు నాగేశ్వరరావు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పక్కనే నివసిస్తున్నా ఈ ప్రాంతానికి తాగునీటి పైపులైన్ ఏర్పాటు చేయలేదని వాపోయారు. దీనికి వెంటనే స్పందించిన నాగేశ్వరరావు, తన సొంత ఖర్చులతో ట్యాంకర్ ను తెప్పించి తాగునీటిని సరఫరా చేయించారు. దీంతో సుందరయ్య నగర్ వాసులు నాగేశ్వరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ బాషా, వార్డు నాయకులు, షేక్ మున్నా, షేక్ ఫిరోజ్,ఈదర సుధాకర్, షేక్ మియాజాన్, షేక్ దర్బార్ సయ్యద్ చాంద్ బాషా, షేక్ షాహిదా షేక్ రసూల్, షేక్ సుల్తాన్ పాల్గొన్నారు.

# డబుల్ సెంచరీ దాటిన ప్రకాశం విద్యార్థుల ప్రాంగణ ఎంపికలు



కందుకూరు, మేజర్‌న్యూస్: 208 మంది ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులు, తమ ఫైనల్ ఇయర్ మొదటి సెమిస్టర్ పూర్తయ్యే నాటికి, వివిధ మల్టీ నేషనల్ కంపెనీలు అయినటువంటి విప్రో, ఇంపార్, యం కోర్, క్యూ- కనెక్ట్, సి.జి.ఐ మరియు ఎక్సెల్ ఆర్ లలో ఉద్యోగ అవకాశాలను పొందినట్లు కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ తెలిపారు. వివిధ మల్టీ నేషనల్ కంపెనీలలో పని చేసిన అనుభవం కన్నా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో తాను పోషించిన పాత్ర తనకు చాలా తృప్తిని, ఆనందాన్ని కలిగించాయన్నారు శ్రీనివాస్. తమ కళాశాలలో చేరిన విద్యార్థులకు మంచి విద్యతో పాటు ఉద్యోగ భరోసా కల్పించడమే తన ధ్యేయమన్నారు. రాబోయే రోజుల్లో తనకున్న కార్పొరేట్ సంబంధాలతో మరిన్ని ప్రాంగణం ఎంపికలను కళాశాలలో నిర్వహిస్తామన్నారు.

ఉద్యోగ అవకాశం పొందిన విద్యార్థులతో ఫోటోషూట్ లో పాల్గొన్న కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య విద్యార్థులతో, తమ కళాశాల అందించిన అవకాశాలను సమర్ధవంతంగా ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించినందుకు విద్యార్థులను అభినందించారు. సాఫ్ట్వేర్ ఉద్యోగ మాంద్యం ఉన్న ఈ తరుణంలో కూడా అధిక సంఖ్యలో ప్రకాశం విద్యార్థులు ఉద్యోగాలు సాధించడంలో శ్రీనివాస్ రచించిన సమర్థ ప్రణాళికలు, వాటిని అమలు పరిచిన విధానమే కీలక భూమిక పోషించాయన్నారు. ఘన విజయాలు సాధించడంలో తమకు వెన్నుముకగా ఉండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న తమ కళాశాల అధ్యాపకుల పాత్రను మరువలేమన్నారు.

ఉద్యోగం పొందిన విద్యార్థులు మాట్లాడుతూ, క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ నుండి ప్రాంగణ ఎంపిక తుది దశ వరకు తమ కళాశాల అందించిన సహాయ సహకారాల ద్వారా ఈ విజయాన్ని అందుకోగలిగామన్నారు. 16 సంవత్సరాలు హెచ్.సి.యల్ లో పనిచేసిన అనుభవం ఉన్న తమ కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్ రిటర్న్ ఎగ్జామ్స్, గ్రూప్ డిస్కషన్స్, టెక్నికల్ మరియు హెచ్.ఆర్ ఇంటర్వ్యూస్ లాంటి దశలను విజయవంతంగా ఛేదించడానికి, చేసిన దిశా నిర్దేశం తమకు ఎంతగానో ఉపయోగపడిందన్నారు. స్వతహాగా డైరెక్టర్ అయినప్పటికీ ప్లేస్ మెంట్ సెల్లో కీలక పాత్ర పోషించి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన శ్రీనివాస్ కు విద్యార్థులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

ఫోటోషూట్ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ వరపర్ల హరిబాబు, ఏ.ఓ దాసరి కొండల రావు, వివిధ డిపార్ట్మెంట్ల ప్లేస్మెంట్ కో ఆర్డినేటర్స్ బాలకృష్ణ, గద్దె సురేష్, యన్ మాధవ, కొల్ల కోటయ్య, శ్రీనివాస రెడ్డి, షరీఫ్ మరియు హెచ్.ఓ.డి లు విద్యార్థులతో పాటు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం

## రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు రామ సత్యనారాయణ

పొదిలి ,మేజర్ న్యూస్ : ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యమని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం అయిన మాజీ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునుపూడి భాస్కర్ నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను అధ్యక్ష పదవి



తీసుకున్న సమయం నుండి తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ ఆరు రోజులు అందర్నీ కలిసి ఆయా ప్రాంతాల్లో ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటున్నాను అన్నారు. గ్రామస్థాయి నుండి సభ్యత్వం నమోదు చేసి సంఘాన్ని బలోపేతం చేస్తామన్నారు. ఆర్యవైశ్యులు అందరూ పార్టీలకు అతీతంగా సంఘ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.



త్వరలో హైదరాబాదులోని ఆర్యవైశ్య భవనాన్ని రాష్ట్ర బిజెపి నాయకులు టీ జే వెంకటేష్ సహకారంతో ఆధునికరిస్తామన్నారు. ఈ సందర్భంగా గునుపూడి భాస్కర్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ ను పూలమాలవేసి ,శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పల్లపోతు వెంకటేశ్వరరావు, అదనపు కోశాధికారి వెచ్చ సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు చీమకుర్తి ప్రసాద్, రామ్మోహన్, వందనపు జగన్నాధ రావు, ఏ లక్ష్మణరావు, చీతిరాల నాగేశ్వరరావు, దివ్వెల మురళి, అప్పల సత్యనారాయణ, పేరుమాళ్ళ చెంచునారాయణ, నారాయణ, భూమా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రలో లోకేష్ ను కలిసిన ఉగ్ర



పామూరు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రలో యలమంచిలి నియోజకవర్గంలో జరుగుతున్న పాదయాత్రలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి యువగళం పాదయాత్రకు మద్దతు తెలిపి పాదయాత్రలో పాల్గొన్నారు.








# యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

**ప్రజాస్వామ్య ప్రభుత్వాల ఏర్పాటులో యువత కీలక పాత్ర**

**18 ఏళ్ళు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి**

**రైజ్‌లో 'ఓటర్ నమోదు అవగాహన సదస్సు'లో జిల్లా కలెక్టర్**

ఒంగోలు, టంగుటూరు, మేజర్‌న్యూస్ : ప్రజాస్వామ్య ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంలో యువత కీలకపాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. శుక్రవారం ఒంగోలు సమీపంలోని రైజ్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన 'స్వీప్' అవగాహనా కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులకు ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు నెలలుగా ఈ కళాశాలలో ఓటరు నమోదు ప్రక్రియ నిర్వహించి సుమారు 2 వేల మందిని ఓటర్లుగా నమోదు చేశారన్నారు. 18 ఏళ్లు నిండిన వారందరూ కచ్చితంగా ఓటు నమోదు చేసుకోవాలన్నారు. అదే విధంగా 18 ఏళ్లు పూర్తి కాబోతున్న వారు ప్రొస్పెక్టివ్గా ఓటు నమోదు చేసుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిదని కలెక్టర్ తెలిపారు. పాలకులుగా ఎవరు ఉండాలో నిర్ణయించే అధికారం ఓటర్లకు రాజ్యాంగం కల్పించిందన్నారు. విద్యార్థులు దేశ, రాష్ట్ర రాజకీయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. తద్వారా సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవడానికి అవకాశం ఉంటుందని అయన చెప్పారు. ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో కచ్చితంగా ఓటు వేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తమ పరిసర ప్రాంతాలలో ఇప్పటి వరకు నమోదు చేసుకోని అర్హులు ఉంటే వారికి కూడా ఈ విషయాలను తెలియజేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో 54 విద్యా సంస్థలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత రెండు నెలలుగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఈ.వి.ఎం, వి.వి ప్యాట్లపై అవగాహన కల్పించారు. తొలుత స్వీప్పై విద్యార్థులు ప్రదర్శించిన ప్రత్యేక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఈ.ఆర్.ఓ నారదముని, కళాశాల డైరెక్టర్ ఏ.వి భాస్కరరావు, టంగుటూరు తహశీల్దార్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యునిగా కొప్పులు రాజు ఎన్నిక

**– ఘనంగా సన్మానించిన శ్రీపతి సతీష్**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సిడబ్ల్యుసి సభ్యునిగా కొప్పుల రాజు ఎన్నికైయ్యారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్ర రత్న భవన్‌నికి పదవీ హోదాలో తొలి సారి వచ్చిన కొప్పుల రాజుకి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ అభినందనలు తెలియజేశారు. శాలువాత కప్పి ఘనంగా సత్కరించారు. మాజీ ఐఏఎస్ అధికారిగా దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ప్రభుత్వంలో నిరుపేదలకు పనికి ఆహార పథకం ప్రవేశపెట్టిన ప్రధాత కొప్పుల రాజు అని తెలియజేశారు. రాబోవు రోజుల్లో దళితులు మొత్తం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని విడిచి మాతృ పార్టీ అఖిల భారత కాంగ్రెస్ పార్టీలో తిరిగి వస్తారని, ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ తిరుగు లేని శక్తిగా ఎదుగుతుందని, మొన్న కర్ణాటక, నిన్న తెలంగాణ, రేపు ఆంధ్ర ప్రదేశ్‌లో పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రాబోతుందని, రాహుల్ గాంధీని ప్రధాని చేసి రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, రైల్వే జోన్ రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని, కాంగ్రెస్ పార్టీని విడిచిపోయిన నాయకులందరూ కాంగ్రెస్ పార్టీలోకి రావాలని శ్రీపతి సతీష్ కోరారు.

## భవిష్యత్తు జనసేనదే...

- పార్టీ బలోపేతం కోసం ప్రతీ ఒక్కరూ కష్టపడాలి
- 30 డివిజన్‌లో మహిళలు, యువత వైసీపిని వీడి జనసేన తీర్థం
- పార్టీ కండువాల కప్పి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : భవిష్యత్తు జనసేనదే, పార్టీ బలోపేతం కోసం ప్రతీ ఒక్కరూ కష్టపడి పని చేయాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ పిలుపునిచ్చారు. ఒంగోలులోని 30వ డివిజన్‌లో వెరిచర్ల బుజ్జి ఆధ్వర్యంలో వైసీపీ నుండి పలువురు మహిళలు, యువకులు జనసేన పార్టీలో చేరారు. షేక్ రియాజ్ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరుస్తూ ఇంతమంది మహిళలు, యువకులు పార్టీలోకి రావడం మంచి పరిణామం అన్నారు. తప్పకుండా మీకు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారు శ్రావణి, ఋతుమ్మ, లక్ష్మి, వెంకటమ్మ, సుగుణ, లక్ష్మి, పార్వతి, మని కుమార్, శివ,



నిఖిల్, నాజు, వెంకట నరసయ్య, తచ్చు, తదితరులకు పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, రాయని రమేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి గోవింద్ కోమలి, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఆకుపాటి ఉష, 21వ డివిజన్ అధ్యక్షురాలు వాసుకి నాయుడు, వీర మహిళలు మాదాసు సాయి నాయుడు, సుంకర కళ్యాణి, జనసేన నాయకులు చంగళశెట్టి రాఘవ, గలగల పవన్, యాదల సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## 18న అయ్యప్ప స్వామి, దుర్గా అమ్మవారి పడిపూజ

**సర్వ దీక్షా మాలలు ధరించిన భక్తులందరూ పాల్గొనాలి**

**మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు, శిద్ధా సుధీర్ దంపతులు పిలుపు**




ఒంగోలు, మేజర్‌న్యూస్: సోమవారం రాత్రి 7 గంటలకు లాయరుపేట, మంగమూరురోడ్డు మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు స్వగృహంలో శ్రీ అయ్యప్పస్వామి పడిపూజభజన, దుర్గా అమ్మవారి పడిపూజా మహోత్సవం నిర్వహిస్తున్నట్టు మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు, శిద్ధా సుధీర్‌కుమార్ దంపతులు తెలిపారు. భక్తులందరూ పాల్గొని భిక్షా, స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## తహాశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్వాడీలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: తమ సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న అంగనవాడి కార్యకర్తలు,హెల్పర్లు స్థానిక తాసిల్దార్ వద్ద బైఠాయించి పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా తమ సమస్యలను సమ్మె విరమించేది జరగదని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

## గిద్దలూరులో వైసిపికి భారీషాక్

**–తెదేపాలోకి వలసల సునామి**

**తెదేపాలోకి చేరిన యడవల్లి సర్పంచ్, ఉప సర్పంచ్, ఆరుగురు వార్డు మెంబర్లు**

**–వైసీపీకి గుడ్ బై చెప్పిన గుడిమెట్ట సర్పంచ్, మాజీ ఎంపిపి**




గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. రాచర్ల మండలం యడవల్లి గ్రామంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో భవనం పుల్లారెడ్డి, భవనం శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ భవనం పేరమ్మ, ఉప సర్పంచ్ ఇరగనబోయిన రంగలక్ష్మమ్మ, ఆరుగురు మంది వార్డు మెంబర్లు, వారి అనుచరులతో సహా తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో తెలుగుదేశం విజయం కోసం ప్రతి ఒక్కరూ ఎదురు చూస్తున్నారన్నారు. జగన్ రెడ్డి అరాచక పాలనను వ్యతిరేకిస్తూ వైకాపాను వీడుతున్నట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు. వార్డు మెంబర్లు గంగారపు శారద, కీర్తి లక్ష్మీదేవి, మంచికంటి లక్ష్మీదేవి, మట్టిమల్ల శారమ్మ, తోట వెంకట సుబ్బయ్య, రెడ్డెం కేశవరెడ్డి, యడవల్లి పంచాయతీ నాయకులు పాశం వీరయ్య, ఇరగనబోయిన రామయ్య, ఇరగనబోయిన లక్ష్మయ్య, పాశం వెంకటేశ్వర్లు, పాశం నారాయణ, పాశం చిన్న నారాయణ ,యన్నం శ్రీనివాసరెడ్డి, యన్నం నారాయణరెడ్డి, కటకంలక్ష్మీనారాయణ, కంబాల వెంకటేశ్వర్లు కంబాల సుబ్బారావు కత్తి నారాయణ, కత్తి శ్రీనివాసులు, మట్టిమల్ల వినయ్ మట్టిమల్ల పొలురాజు, మట్టిమల్ల నాగయ్య, మట్టిమల్ల యేసయ్య, కటారు రమణ, కటారు క్రిష్ణ, రెడ్డెమ్ చెన్నారెడ్డి, కటారు పాండు గంగారపు, శ్రీనివాసరెడ్డి బైళ్ల సాల్మన్‌లు, రాచర్ల మండల అధ్యక్షులు కటికే యోగానంద్, గిద్దలూరు జడ్పీటీసీ బుడతా మధుసూదన్ యాదవ్, కడియం శేషగిరి, కుసుమాల మహానంది యాదవ్, నల్లబోతుల శ్రీనివాసులు, యామా సంజయ్, సనాఉల్లాఖాన్, గోడి ఓబుల్ రెడ్డి, గంటా కృష్ణా రెడ్డి, ముత్తుముల రాజశేఖర్ రెడ్డి, దప్పిలి కాశిరెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, దూదేకుల సయ్యద్ మియా తదితరులు పాల్గొన్నారు.

### వైసిపికి గుడిమెట్ట సర్పంచ్, మాజీ ఎంపీపీ గుడ్ బై

గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలోకి వలసల సునామి మొదలైంది. యడవల్లి సర్పంచ్ వైసీపీని వీడిన గంటల వ్యవధిలోనే వైసీపీ ప్రభుత్వానికి మరో షాక్ తగిలింది.

బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గుడిమెట్ట పంచాయతీ, జి.కొత్తపల్లె గ్రామంలో ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డ్ సమక్షంలో రాచర్ల మండల మాజీ ఎంపీపీ రెడ్డిపతిలక్ష్మిగారి లక్ష్మీదేవి, గుడిమెట్ట పంచాయతీ వైసీపీ సర్పంచ్ రెడ్డిపతిలక్ష్మిగారి కాశిరెడ్డి, గ్రామ వార్డు మెంబర్లు, వారి అనుచరులతో సహా వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో టీడీపీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు.

## వైసిపి రాష్ట్ర మైనారిటీ జాయింట్ సెక్రెటరీగా ఎస్.కె షేక్షావలి



మార్కాపురం,మేజర్‌న్యూస్ : వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా ఎస్ కె .షేక్షావలి నియమితుల య్యారు.ఈ మేరకు గురువారం సాయంత్రం రాష్ట్ర పార్టీ కార్యాల యం నుండి అధికారికంగా ఉత్తర్వు లు వెలువడ్డాయి. ఈయన గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో 2001- 2005 మధ్యకాలంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గా పనిచేశారు. అలాగే పట్టణంలోని ప్రజలకు బాగా సుపరిచితులు. ఈయన 2019 శాసన సభ ఎన్నికల అనంతరం టిడిపిని వీడి వైసిపి పార్టీలో చేరారు. అప్పటి నుండి వైసిపిలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా షేక్షావలి మాట్లాడు తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా తనను ఎంపిక చేసిన ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి, నియోజక వర్గ వైసిపి యువ నేత కుందూరు కృష్ణమోహన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైసిపి ప్రభుత్వం నేడు మైనారిటీల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని జగన్ పాలనను అయన కొనియాడారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## నల్లచీరలతో ప్రదర్శన



నగరం, మేజర్‌న్యూస్ : అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్య పరిష్కరించకుండా ఆయా అంగన్‌వాడీ కేంద్రాకు వేసిన తాళాలు పగులగొట్టడాన్ని నిరసిస్తూ అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రత్నకుమారి, నళినిలు పేర్కొన్నారు. శుక్రవారం యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక మండల తహశీల్దారు కార్యాలయం వద్ద చేస్తున్న సమ్మె నాల్గవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు నల్లచీరలతో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కేంద్రాల తాళాలు పగలగొట్టటం సిగ్గుచేటన్నారు. తమ సమస్యల పరిష్కారానికి వెంటనే చర్చలకు పిలవాలని పలువురు నాయకులు కోరారు. సమ్మెలో అంగన్‌వాడీ కార్యకర్తలు రాజ్యలక్ష్మి, ఇతర వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## తుఫానులో దెబ్బతిన్న ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది

- ఆర్‌డిఓ బిఎస్‌హేలా షారోన్



నగరం, మేజర్‌న్యూస్ : ఇటీవల ఏర్పడ్డ తుఫానులో దెబ్బతిన్న వరి పంటను రేపల్లె ఆర్‌డిఓ బిఎస్‌హేలా షారోన్ పరిశీలించారు. మండల కేంద్రమైన నగరంలోని వరిపొలాలను షారోన్ పరిశీలించి మాట్లాడుతూ ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. నష్టపరిహారం అందించేందుకు జాబితా తయారు చేస్తున్నామన్నారు. ఇప్పటికే మండలంలో సుమారు 20 వేల ఎకరాలకు నష్టం వాటిల్లినట్లు గుర్తించామన్నారు. కార్యక్రమంలో మండల తహశీల్దారు ఎం. ప్రమీల, మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు, ఎంపీడీఓ ఎంకె చక్రపాణిప్రసాద్, ఎఇఓ కె నాగశ్రీనివాసరావు, విఏఏ భూదేవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీని వీడి ముత్తుముల సమక్షంలో టీడీపీలో చేరిక



రాచర్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ వైసీపీకి భారీ షాక్ తగిలింది. రాచర్ల మండలం, యడవల్లి గ్రామంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో భవనం పుల్లారెడ్డి, భవనం శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ భవనం పేరమ్మ, ఉప సర్పంచ్ ఇరగన బోయిన రంగలక్ష్మమ్మ 6 మంది వార్డు మెంబర్లు, వారి అనుచరులతో సహా టీడీపీ తీర్ధం పుచ్చుకున్నారు. ఈ సంద ర్భంగా అశోక్ రెడ్డి వీరికి టీడీపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానిం చారు. రాష్ట్రంలో తెలుగుదేశం విజయం కోసం ప్రతీ ఒక్కరూ ఎదురు చూస్తున్నా రని, జగన్ రెడ్డి అరాచక పాలనను వ్యతిరేకిస్తూ వైసీపీని వీడుతున్నట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు. రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో అశోక్ రెడ్డి గెలుపు కోసం కష్టపడి పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ని వీడి టీడీపీలో చేరిన వార్డు మెంబర్లు గంగారపు శారద, కీర్తి లక్ష్మీదేవి, మంచికంటి లక్ష్మీదేవి, మట్టిమల్ల శారమ్మ, తోట వెంకటసుబ్బ య్య, రెడ్డెం కేశవరెడ్డి, యడవల్లి పంచాయతీ నాయకులు పాశం వీర య్య, ఇరగన బోయిన రామయ్య, ఇరగన బోయిన లక్ష్మయ్య, పాశం వెంకటేశ్వర్లు, పాశం నారాయణ, పాశం చిన్న నారా యణ, యన్నం శ్రీనివాస రెడ్డి, యన్నం నారా యణరెడ్డి, కటకం లక్ష్మీనారా యణ, కంబాల వెంకటేశ్వర్లు కంబాల సుబ్బా రావు కత్తి నారాయణ, కత్తి శ్రీనివాసులు, మట్టిమల్ల వినయ్, మట్టి మల్ల పోలురాజు, మట్టిమల్ల నాగయ్య, మట్టిమల్ల యేసయ్య, కటారు రమణ, కటారు క్రిష్ణ, రెడ్డెమ్ చెన్నారెడ్డి, కటారు పాండు, గంగారపు శ్రీనివాసరెడ్డి, బైళ్ల సాల్మన్‌లు, రాచర్ల మండల అధ్యక్షులు కటికే యోగానంద్, గిద్దలూరు జడ్పీటీసీ బుడతా మధుసూదన్ యాదవ్, కడ ియం శేషగిరి, కుసుమాల మహానంది యాదవ్, నల్లబోతుల శ్రీని వాసులు, యామా సంజయ్, సనాఉల్లాఖాన్, గోడి ఓబుల్ రెడ్డి, గంటా కృష్ణా రెడ్డి, ము త్తుముల రాజశేఖర్ రెడ్డి, దప్పిలి కాశి రెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, దూద ేకుల సయ్యద్ మియా పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



కొల్లూరు, మేజర్‌న్యూస్: దివ్యాంగులను జనజీవన స్రవంతి లోకలపడంలోప్రజలందరూ సహకరిం చాలని కొల్లూరు మం డలవైస్ ఎంపీపీ మురాలరాం బాబుఅన్నారు.శుక్రవారం స్థానిక గౌడపాలెం పాఠశాలలోని భవిత కేంద్రంలో జరిగిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలలోరాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు భవిత కేంద్ర ఉపాధ్యాయులు ధనరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైస్ ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దివ్యాంగులు కూడాఅభివృద్ధి చెందాలి అనే దృక్పథంతో దివ్యాంగులకు వినికిడి యంత్రా లు, కాలిపర్స్, సైకిల్, వీల్ చైర్ మరియు ప్రత్యేక బోధన ఉపకరణములుఅందించుట జరుగు తున్న దని అందులో భాగంగా కొల్లూరు మండలంలో నిదృష్టి లోపం వినికిడి లోపం గల విద్యార్థులు 8 మందికి టాబులు ఒకరికి వినికిడి యంత్రముఅందించడం సంతోషం చదగిన విషయం.ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను అందిపు చ్చుకొని అభివృద్ధి చెందాలని ప్రభుత్వ పాఠశాలలను బలోపే తం చేయాలని తెలియజేశారు.మండలవిద్యాశాఖ అధికారి జ్యోతి మాట్లాడు తూ దివ్యాంగులైన విద్యార్థులకు ప్రతి ఒక్కరూ చేయూ తనందించి వారి అభివృద్ధికి కృషి చేయా లని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలోస్థానిక ప్రధాన ఉపాధ్యాయులు రమేష్ ,భవిత కేంద్ర ఉపాధ్యాయులు ధన రాజు, ఆంతోనమ్మ , ప్రత్యేక ఉపాధ్యాయుని కల్పన, పాఠ శాల సిబ్బంది తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## నాలుగో రోజుకు చేరుకున్న అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ సమ్మె



మార్కాపురం, మేజర్ న్యూస్: పిల్లలు, గర్భిణి బాలింతలకు మెరుగైన సేవలు అందించాలని, ఐసిడిఎస్ కు కేటాయిస్తున్న నిధులు పెంచాలని అలాగే అపరిష్కృతంగా ఉన్న న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఏఐటియుసి, సిఐటియు) రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు స్థానిక అంగన్వాడి సిబ్బంది చేపట్టిన సమ్మె శుక్రవారానికి నాలుగవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం జరిగింది.సమ్మెకు మద్దతుగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సయ్యద్ జావిద్ అన్వర్ ఆధ్వర్యంలో అ పార్టీ ప్రతినిధి బృందం దీక్షా శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతును అందించడం జరిగింది. కావున ఇప్పటికైనా వెంటనే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ కె కాసిం, సిఐటియు పట్టణ కార్యదర్శి రుబెన్, జిల్లా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షులు టి రేణుక దేవి, ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, సిఐటియు యూని యన్ అధ్యక్ష, కార్యదర్శులు లలిత కుమారి, కె ప్రభావతి, ఎం రమాదేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దూదేకుల ఖాసీం వలి, కిసాన్ నాయకులు శీలం రామకృష్ణారెడ్డి, ఎస్ కె.ఇస్మాయిల్, ఎస్ కె మతిన్ భాష ,జక్కుల బొర్రయ్య, ఎస్ కె అబ్దుల్ల,బొగ్గు రామిరెడ్డి, రిజ్వాన్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు కుమ్మరమకట్ట సెంట ర్ నందు డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి హాస్పటల్ వారు గిద్దలూ రు మండలం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో శు క్రవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా మందులు, మరియు ఉచితముగా ఆపరేషన్ కూడా చేస్తున్నారు. డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి ముఖ్య ఉద్దేశం 2024 లో జరగబోవు సాధారణ ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుటకు సిద్ధముగా ఉన్నానని తెలియజేస్తూ, ఎల్లవేళలా మీ వెంటే ఉంటానని మీ సహాయ సహకారాలు నాకు అందించాలని కోరుచున్నాను. డిసెంబర్ 15 వ తారీఖు,2023న గిద్దలూ రు నియోజకవర్గంలోని గిద్దలూరు మండలం కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని (మెగా హెల్త్ క్యాంప్) గిద్దలూరు మండలంలోని కొత్తపల్లె గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. మెగా వైద్య శిబిరా నికి వచ్చిన పేషెంట్లకు ప్రతి ఒక్కరికిని సంబంధించిన అన్ని పరీక్షలు బరువు మరియు బిపి, షుగర్, కంటి కలకలు, కంటికి సంబంధించిన పరీక్షలు అందరికీ కామన్ గా పరీక్షించి తగిన మందులు అందజేసి తగు సూచనలు సలహాలు తెలియపరచెను. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం లో ఓపి 242మంది, ఐ ఆపరేషన్- 41 మంది, ఈ ఎన్ టి సర్జరీస్- %ూ%3,మంది, జనరల్ సర్జరీస్- 06,మందికి ఆర్థో ఆపరేషన్ 02,మందికి) గైనిక్ సర్జరీ 7, మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు కూడా ఉచితంగా అందజేశామని అక్కడ మెగా క్యాంపు నిర్వహించిన డాక్టర్ తెలిపారు. ఆపరేషన్ సమయంలో వెహికల్ కూడా సొంత ఖర్చుతో ఏర్పాటు చేయుచున్నారు. ప్రతి గ్రామంలో డాక్టర్ బ్రహ్మానంద రెడ్డికి ప్రజాబలం ఎక్కువగా ఉన్నది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రైలు ఢీకొని వృద్ధుడు మృతి

తర్లుపాడు, మేజర్ న్యూస్: రైలు ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన తర్లుపాడులో శుక్రవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం తర్లుపాడు, మార్కాపురం రోడ్డు ఎల్ సి నెంబర్ 231 గేట్ ను ఎక్స్ప్రెస్ ట్రైన్ రావడం మూలాన మూసి వేయడం జరిగింది. దీంతో స్థానిక నాయుడు పల్లె ఎస్సీ కాలనీకి చెందిన గోదా తిరుపాలు (70) సం, గేటు సమీపాన ఉన్నరోడ్డు దాటుతున్న క్రమంలోఆకస్మికంగా మార్కాపురం వైపు వెళ్తున్న ఎక్స్ప్రెస్ ట్రైన్ ఆ వృద్ధిని ఢీ కొట్టడం జరిగింది. దీంతో వృద్ధుడు రెండు ముక్కలుగా విడిపోయి మరణిం చడం జరిగింది. ఈయనకు భార్య, పిల్లలు ఉన్నారు. ఈయన నిత్యము గ్రామంలో పారిశుధ్య పనులు చేస్తూ జీవనంగడిపేవారు. మృతుడికి వయస్సు తోపాటు వినికిడి లోపం కూడా కలదు. వృద్ధుడు మృతి చెందిన విషయాన్ని విధుల్లో ఉన్న గేట్ పాయింట్స్ మాన్ స్థానికస్టేషన్ మాస్టర్ కు తెలియజే యడం జరిగింది. దీంతో వెంటనే స్టేషన్ మాస్టర్ కూడా మార్కాపురం రైల్వే పోలీస్ శాఖఅధికారులకు సమాచారాన్ని తెలియజేశారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మూడు పూరిళ్ళు దగ్ధం



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిది .లోని మీసాలవారిపాలెం ఎస్టీ కాలనీలో అగ్ని ప్రమాదం చోటుచేసికొని మూడు పూరిళ్ళు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన కొమరగిరి దుర్గ, కోనేటి నాగమ్మ, కోనేటి సత్యవతిల పూరిళ్ళు అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమమై సుమారు రూ.5 లక్షలు ఆస్తి నష్టం జరి గింది. తొలుత దుర్గ ఇంట్లో వంట చేస్తుండగా నిప్పురవ్వలు ఎగసిపడి మంటలు వ్యాపించాయని, వెంటనే ప్రక్కనే వున్న మరో రెండు పూరిళ్ళకు మంటలు వ్యాపించి ప్రమాదం చోటు చేసికొందని బాధితులు తెలిపారు. మండలను రేపల్లె అగ్నిమాపక సిబ్బంది అదుపులోకి తెచ్చారు. అగ్ని ప్రమాదం జరిగినట్లు తెలిసికొన్న గ్రామ సర్పంచ్ చింతల సుబ్బారావు, విఆర్‌ఓ సుధాకర్ లు బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు దగ్గరుండి అందించారు.

## పొట్టి శ్రీరాములుకు నివాళ్లు అర్పించిన ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, మేజర్‌న్యూస్: అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా పట్టణంలోని వెంకటనారాయణ బజార్‌లో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి కందుకూరు టిడిపి ఇన్‌చార్జ్ ఇంటూరినాగేశ్వరరావు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. పొట్టి శ్రీరాములు ఆశయ సాధన కోసం అందరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కొత్తూరు వెంకట సుధాకర్, కొత్త వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, రాజా, చిలకపాటి మధుబాబు, రాయపాటి శ్రీనివాసరావు, పొడపాటి మహేష్, సవిడిబోయిన వెంకటకృష్ణ, షేక్ సలాం, పులి నాగరాజు, బద్దిపూడి శికామణి, షేక్ ఫిరోజ్, వేముల ప్రసాద్ ముప్పవరపు వేణు, గుమ్మ శివ, మచ్చ మనోహర్, లింగాబత్తిన మాల్యాద్రి, దార్ల సుబ్బారావు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## జహంగీర్‌కు నివాళ్లు అర్పించిన నాగేశ్వరరావు



కందుకూరు,మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని ఆజ్మల్ హుస్సేన్ హాస్పిటల్ వద్ద షేక్ జహంగీర్ శుక్రవారం మృతిచెందారు. స్థానిక నాయకులు ద్వారా విషయం తెలుసుకొన్న టిడిపి ఇన్‌చార్జ్ ఇంటరి నాగేశ్వరరావు జహంగీర్ నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, షేక్ సలాం, షేక్ భాష, షేక్ ఖలీల్ మున్నా ఇతర ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో కన్నుల పండువుగా గోవింద స్వాముల నగరోత్సవం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణంలో శ్రీ వెంకటేశ్వరస్వామి 19వ నగరోత్సవం కన్నుల పండువుగా అంగరంగ వైభవంగా జరిగింది. పట్టణంలోని పురవీదులు గోవింద నామస్మరణతో మారుమ్రోగింది. మంగళవాయిద్యాలతో





బాలికల దివ్యజ్యోతులతో హరి హరక్షేత్రం నుండి ప్రారంభమైన వెంకటేశ్వర స్వామి నగరోత్సవం వైభవంగా గోవింద స్వాముల భక్త బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎయంసి మాజీ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకులు మారం వెంకారెడ్డి ముఖ్యఅతిదిగా హాజరైనారు. నగరోత్సవంలో భారీ సంఖ్యలో గోవిందస్వాములు, భవానీ స్వాములు, అయ్యప్పస్వాములు, మాలలు ధరించిన సర్వదీక్షాస్వాములు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో నలుగురు పిల్లలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పాలేటిపాడు గ్రామంలో పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో ఎంపీడీవో కే.జలాజాస్మి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ కేంద్రంలో నలుగురు పిల్లలు ఉండటం చూడటంతో ఎంపీడీవో అవాకయ్యారు. సుమారు కేంద్రంలో 25 మంది పిల్లలతో అంగన్వాడి కార్యకర్త ఆయాతో ఉండవలసిన కేంద్రం నలుగురు పిల్లలు ఉండటం ఆశ్చర్యంగా ఉందని ఎంపీడీవో తెలిపారు. కార్యకర్తలు కేంద్రంలో పిల్లల సంఖ్య ఎందుకు తక్కువగా ఉన్నారు. ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు. అర్థం కావటం లేదని ఎంపీడీవో ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం మీ అంగన్వాడి కేంద్రాలకు సూపర్వైజర్లు తనిఖీలు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నా మా కేంద్రాలకు ఐసిడిఎస్ సిడిపిఓ సూపర్వైజర్లు తనిఖీలు చేస్తున్నారని కానీ కేంద్రంలో గ్రామాల్లో పిల్లలు ప్రైవేట్ పాఠశాలలకు పంపించడం వల్ల కేంద్రం పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గిందని కార్యకర్తలు తీసుకుని వెళ్లారు. ఏది ఏమైనప్పటికీ గ్రామాల్లో కేంద్రంలో ఉన్న కార్యకర్తలు, ఆయాలు, పిల్లల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎంపీడీవో తెలిపారు.

# సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగుతుంది

కందుకూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కె రెహనా బేగం, శేషమ్మ డిమాండ్‌చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలందరూ ఐక్యంగా ఉన్నారని సమస్య పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగింది అని తెలియజేశారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలు తాసిల్దార్ కార్యాలయం వద్ద నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కె రెహమాన్ బేగంగారు సహాయ కార్యదర్శి శేషమ్మ గారు కందుకూరు ప్రాజెక్టు నాయకులు ఎస్. కె రహమతు నీ సా బేగం ఏరాజేశ్వరి ఎస్ సరస్వతి ఏ అనురాధ సిఐటియు నాయకులు ఎస్సే గౌస్ సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. అంగన్వాడి సమ్మెకు ఏఐటీయూసీ నాయకులు సురేష్ బాలకోటయ్య ఆనందమోహన్ సంఘీభావం తెలిపారు.



కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు ఎస్.కెమున్వర్ సుల్తానా ఎం పద్మ సిఐటియు నాయకులు డిరామ్మూర్తి ఎస్ పవన్ పాల్గొన్నారు

## ప్రకాశం ఎన్‌సిసి విద్యార్థికి అరుదైన అవకాశం

కందుకూరు, మేజర్‌న్యూస్: భారత భవిష్యత్ సైనికులకు శిక్షణ ఇచ్చే ఇండియన్ మిలటరీ అకాడమీలో శిక్షణా పొందేందుకు ప్రకాశం ఎన్.సి.సి విద్యార్థికి అపూర్వ అవకాశం దక్కింది.1932 లో ఉత్తరాఖండ్ , డెహ్రా డూన్ లో ఏర్పాటు చేసిన ఇండియన్ మిలటరీ అకాడమీ ఈ అకాడమీ దేశంలో ఆర్మ్డ్ ఫోర్సెస్ అధికారులకు శిక్షణ ఇచ్చే అకాడమీలలో ఒకటి .డైరెక్ట్ జనరల్ ఎన్.సి.సి వారు ప్రతి ఏటా నిర్వహించే ఇండియన్ మిలటరీ అకాడమీ అటాచ్ మెంట్ క్యాంపు ను ఎన్.సి.సి క్యాడేట్స్ కు నిర్వహించనుంది. ఇది కేవలం డైరెక్ట్స్ లోని ఉత్తమ ఎన్.సి.సి క్యాడెట్స్ కు మాత్రమే ఈ ఇండియన్ మిలటరీ అకాడమీ అటచ్ మెంట్ క్యాంపుకు అర్హులు . ఇందులో భాగంగా 34(ఏ)బి.ఎన్. ఎన్.సి.సి అండర్ ఉన్న ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజ్ ( కందుకూరు)అండర్ లో



ఉన్న 185ఏ కాయ్ ఎన్.సి.సి క్యాడెట్ జూనియర్ అండర్ ఆఫీసర్ డి.సునీల్ కుమార్ ఈ నెల 17 నుండి 28 వరకు ఉత్తరా ఖండ్ , డెహ్రాడూన్ లో జరగబొయే ఇండియన్ మిలిటరీ అకాడమీ అటాచ్ మెంట్ క్యాంపుకు ఎంపిక కావడం గర్వ కారణం.ఆంధ్ర ప్రదేశ మరియు తెలంగానా డైరెక్టరేట్స్ నుండి కేవలం 18 మంది ఎంపిక కాగా వీరిలో గుంటూరు గ్రూప్ నుండి కేవలం ఇద్దరు మాత్రమే ఎంపిక అయ్యారు వీరిలో సునీల్ కుమార్ ఒకరు కావడం గర్వకారణంలి ఎంపిక అయిన క్యాడేట్ట్ లు 12 రోజుల పాటు ఇండియన్ మిలటరీ అకాడెమీ డెహ్రాడూన్ లో ఆఫీసర్స్ తో ట్రైనింగ్ లో పాల్గొనన్నునారు . ప్రకాశం ఎన్.సి.సి నిర్వాహకులు ఎస్.ఎం.మీరావలి, ఎన్.సి.సి ఆఫీసర్స్ హిమామ్ షా, సంతోష్ లు హర్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కంచర్ల రామయ్య డి.సునీల్ కుమార్ ని అభినందిస్తూ ప్రకాశంలో ఉన్న మిగిలిన ఎన్సిసి విద్యార్థులను అదే స్థాయికి తీర్చిదిద్దేందుకు కృత నిశ్చయంతో ఉన్నామని ఆయన చెప్పారు.

# గ్రూప్-2పై అవగాహన

దర్శి, మేజర్‌న్యూస్: గ్రూప్-2 పరీక్షలకి ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకి ఈనెల 17న ఆదివారం ఉదయం 9 గంటలకి ఒంగోలులోని అంజయ్యా రోడ్డులో గల కాపు కళ్యాణ మండపం నందు ఉచిత అవగాహన సదస్సు డి.వై.ఎఫ్.ఐ, యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు యు.టి.ఎఫ్ జిల్లా



కార్యదర్శి డి.వెంకట రెడ్డి, డి.వై.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు కి.వి.పిచ్చయ్య తెలిపారు. దానికి సంబంధించిన వాల్ పోస్టర్‌లను దర్శిలో శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యుటిఎఫ్ డివైఎఫ్ఐ దాత్రి అకాడమీ సంయుక్తంగా అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రముఖ విద్యా వ్యక్త ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణ్ రావు హాజరవుతారని ఉద్యోగం సాధించడం ఎలా సక్సెస్ కావడంపై ఒక చాప్టర్ వైస్ ఎగ్జామ్స్, వీక్లీ ఎగ్జామ్స్ గ్రాండ్ టెస్టులు ఎనాలసిస్ వీటిపై వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవగాహన సదస్సుకి వచ్చిన వారికి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ ఆంధ్రుల సామాజిక ఆర్థిక చరిత్ర ఉచిత స్టడీ మెటీరియల్ ఇవ్వటం జరుగుతుందన్నారు. గ్రూప్-2కి ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు ఈ అవకాశంను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు ఆర్‌జెసి పాల్ కళ్యాణ్, రైతు నాయకులు సందు వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళ్లు అర్పించిన ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి

కందుకూరు,మేజర్‌న్యూస్: ఆంధ్రరాష్ట్రంకోసం తన ప్రాణాలను ధారపోసిన మహనీయుడు అమరజీవి పొట్టిశ్రీరాములు అని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 71 వ వర్ధంతిని పురస్కరించుకొని మహీధర్ రెడ్డి అమరజీవి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో ఈ దేశానికి దివిటీ లాగా వెలిగిన మహాత్ముడు అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు. ఆయన త్యాగం ఆంధ్రజాతి ఎన్నటికీ మరువదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యనాయకులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.



## ప్రపంచ సాహిత్య కళా ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

కందుకూరు,మేజర్‌న్యూస్: శ్రీశ్రీ కళావేదిక ప్రపంచ సాహిత్య కళ ఉత్సవాల కరపత్రాన్ని శుక్రవారం తన కార్యాలయంలో కళావేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశ్రీ కళావేదిక తెలుగు సాహిత్య అభివృద్ధికి సూచిక అని అన్నారు. ఈ నెల 16 ,17. తేదీల్లో పశ్చిమ గోదావరి జిల్లా లోని తాడేపల్లి గూడెంలోఉన్న బుద్దాల కన్వెన్షన్ హాలులో ఏక బిగిన 30 గంటల 30 నిమిషాల 30 సెకండ్ల కాలంలో, నిర్విరామంగా కవితా గోస్టులు, సాహిత్య సేవ జరగడం ఎంతో అభినందనీయమన్నారు.



## పొట్టి శ్రీరాముల ఆశయ సాధనకు కృషి చేద్దాం

### – చీమకుర్తిలో'పొట్టి శ్రీరాములు'కు ఘననివాళులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధన కోసం కృషి చేద్దామని పలువురు ఆర్యైశ్యసంఘ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం చీమకుర్తి పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని ఆయన



విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. తెలుగు ప్రజలందరూ ఒకే రాష్ట్రంగా ఉండాలనే ఉద్దేశ్యంతో పోరాడి ఆమరణ నిరహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించారన్నారు. అమరజీవి పొట్టి శ్రీరామలు త్యాగం మరవలేనిదన్నారు. పొట్టి శ్రీరాములు చేసిన త్యాగానికి గుర్తుగా అమరజీవిగా బిరుదు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నూనె హేమసుందరం, లయన్స్‌క్లబ్ డైరెక్టరు చలువాది రమేష్, కొలిపర్తి సుందరం, నూకల ప్రకాష్, గణపతి, రేవూరి పూర్ణ, చలువాది హనుమంతరావు, నేరెళ్ల సుబ్రహ్మణ్యం, పరాంకుశం శ్రీనివాసమూర్తి, నాగెళ్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏఐటీయూసీ, గౌరవ అధ్యక్షులు అన్వర్ భాష ,సీఐటీయూల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం అంగన్వాడీలు, ఆయాలు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ



సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ కే ఎండీ ఇబ్రహీం మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను తమ ప్రతిష్ట కోసం ఎన్నికల్లో ఓట్ల లబ్ధికోసం ప్రవేశపెడుతున్న వాటిని అమలులో కీలకంగా వ్యవహరిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు, నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని, వెంటనే అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనేక సంవత్సరం నుండి అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న కార్మికులు ఎవరైనా ఉన్నారు అంటే వారు అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలేను అని అన్నారు. సుప్రీంకోర్టు సైతం కనీస వేతనం 26వేల రూపాయలు ఉండాలని, ఎఫ్ఆర్ఎస్ పేరుతో, యాపుల పేరుతో రోజుకు 16 గంటలు అంగన్వాడీ కార్యకర్తలతో పని చేయించుకుంటూ శ్రమదోపిడికి పాల్పడుతున్నారని, వెంటనే కనీస వేతనం 26,000 అమలు చేయాలని, ఎఫ్ఆర్ఎస్ ను రద్దు చేయాలని, అంగన్వాడీ సెంటర్లకు అందజేసే వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ లో నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ సెంటర్లకి రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసే కోడిగుడ్లు పాల ప్యాకెట్లు, కందిపప్పు మొదలైన వస్తువులు నాణ్యత కొరవడి, మురికిపోయిన కోడిగుడ్లు, పుచ్చిపోయిన కందిపప్పు, పాడైపోయిన పాల ప్యాకెట్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఇదేమని ప్రశ్నించిన అంగన్వాడీ కార్యకర్తలపై వేధింపులు జరుగుతున్నాయని ఇది ఏమి సూచిస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అంగన్వాడీ కార్యకర్తలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, మరణించిన కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరములకు పెంచాలని, ప్రధాన అంగన్వాడీ టీచర్కు ఐదు లక్షలు ఆయాకు రెండు లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ఎఫ్ఆర్ఎస్ ను రద్దు చేయాలని, మినీ అంగన్వాడి సెంటర్ ని అంగన్వాడీ కార్యకర్తల పూర్తి వేతనంతో అమలు చేయాలని, ప్రమోషన్స్ పాటించాలని తదితర డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించి అంగన్వాడీలను చిన్నచూపు చూసే విధానాన్ని ప్రభుత్వం మానుకోవాలని వారు హితవు పలికారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వేలం సుబ్బారావు, 108 ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రవికుమార్, ఎంఆర్పీఎస్ నాయకులు షాలేం రాజు, ఆనంద్, నాగరాజు, విజయ్, భరణి, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ, సీఐటీయూ కంబం కన్వీనర్ ఎస్కే అన్వర్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రాజేశ్వరి, సరళ, శారద, ఆదిలక్ష్మి, శ్రీదేవి, మూడు అర్ధవీడు, కంబం, బేస్తవారిపేట మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## మహనీయుడు పొట్టి శ్రీరాములు

దర్శి, మేజర్‌న్యూస్: బాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పోరాడిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని, తుది శ్వాస వరకు ఆంధ్ర జాతి ఐక్యత కోసం పోరాడి అమర జీవి గా చరిత్ర పుటలలో నిల్చిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు. నగర పంచాయతీ కార్యాలయం లో శుక్రవారం



పొట్టి శ్రీరాములు వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన త్యాగని స్మరించుకోవటమే మానం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అన్నారు. తల్లిదండ్రులు వారి బిడ్డలకు మహనీయులు త్యాగాలు గురుంచి చెప్పవలసిన అవశ్యకత ఎంత అయినా ఉందన్నారు. కార్యక్రమం నికి ముందుగా పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, కౌన్సిలర్ లు దారం సుబ్బారావు, పసుపలేటి దత్తత్రేయ, ఇత్తడి దినకర్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం ముట్టడించిన అంగన్‌వాడీలు

పొదిలి,మేజర్‌న్యూస్ : అంగన్‌వాడీల సమస్యల పట్ల ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా శుక్రవారం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు తహసిల్దార్ కార్యాలయం ముట్టడించారు. అంగన్‌వాడీ హెల్పర్స్ వర్కర్స్ యూనియన్ (సిఐటియూ)ఆధ్వర్యంలో ర్యాలీ, ముట్టటడి జరిగింది. ముందుగా నినాదాలు చేస్తూ పట్టణంలోని ప్రదాన రహదారి గుండా తహసిల్దార్ కార్యాలయం చేరుకున్నారు. సిఐటియూ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ తెలంగాణా కన్నా



వెయ్యి రూపాయలు ఎక్కువగా ఇస్తామన్న మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. అంగన్‌వాడీ సమస్యలను పరిష్కారం చేయకుండా, ప్రభుత్వం ఇదే మొండి వైఖరితో ఉంటే రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఇతర శాఖల అధికారుల ద్వారా అంగన్వాడీలను తాళాలు పగులగొట్టించి, నడిపించాలని చూడటం అవివేకమన్నారు. ప్రభుత్వం చేస్తున్న ఉడుత ఊపులకు అంగన్‌వాడీలు బెదిరిపోరన్నారు. మహిళలతో పెట్టుకున్న ఏప్రభుత్వం మనుగడ సాగించి దాఖలాలు లేవన్నారు. అనంతరం తహసిల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సిఐటియూ మండల కార్యదర్శి బి.కోటేశ్వరరావు, అంగన్‌వాడీ పొదిలి ప్రాజక్టు అధ్యక్షురాలు ఎం.శోభారాణి, నాయకులు ఎస్.శారద, లక్ష్మీదేవి, వెంకటమ్మ, షమీమ్, యల్లమ్మ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రావు సుబ్రహ్మణ్యం

మార్టూరు,మేజర్ న్యూస్: నవ తరంపార్టీ మార్టూరు మండలం అధ్యక్షుడు చెరుకూరి సుబ్బారావు కుమార్తె వివాహం సంధర్భంగా ఇసుకదర్శిలో వధువును ఆశీర్వదించిన నవతరంపార్టీ జాతీయ అధ్యక్షుడు రావు



సుబ్రహ్మణ్యం, బాపట్ల జిల్లా అధ్యక్షుడు నలమాల తిరుపతిరావు నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షుడు గోనుగుంట్ల వెంకట సుబ్బారావు, బాపట్ల జిల్లా సీనియర్ నేత కోవూరి వెంకట్రావు, చిలకలూరిపేట పట్టణ అధ్యక్షురాలు షేక్ షమ్మీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం

పొదిలి,మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ద్వారానే సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పారు. రాష్ట్రానిక హోదా సాధించటం కూడా కాంగ్రెస్‌తోనే సాధ్యం అవుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. అన్ని పార్టీల మోసపూరిత పాలన చూసిన ప్రజలు విసుగుచెందారన్నారు. కార్యక్రమంలో పొదిలి మండలశాఖ అధ్యక్షులు షేక్.నసిరుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు నేతపాలెం బాబు, కొనకనమిట్ల మండల అధ్యక్షులు యు.సుబ్బారావు, మండల రైతు సంఘం నాయకులు కొత్తపులి వెంకటేశ్వరరెడ్డి, పి.రాధకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచడం తప్పనిసరి

మార్టూరు,మేజర్ న్యూస్: సంతమావులూరు మండలం కుందుర్తి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిజిఎన్ఎఫ్ మరియు ఎఫర్ట్ వారి ఆర్థిక



సహకారముతో రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారు 50 మొక్కలు నాటారు.అనంతరం రోటరీ క్లబ్ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణానికి చెట్లు ఎంతో దోహదపడతాయని అన్నారు.చెట్లు ఆక్సిజన్ ని సరఫరా చేస్తూ వాతావరణ కాలుష్యాన్ని అరికడతాయని, ఓజోన్ పొర రక్షణ మరియు వర్షాలతోపాటు చల్లని వాతావరణాన్ని అందిస్తాయన్నారు.దీంతోపాటు వైద్య పరంగా మనకు అవసరమైన మందులు,వనమూలికలు అందిస్తాయని గుర్తు చేశారు. భవిష్యత్ తరాలకోసం ప్రతి ఒక్క మనిషి తన జీవితంలో చెట్లు నాటే కార్యక్రమాన్ని కర్తవ్యంగా భావించి సమాజం బాధ్యతను అందరికీ గుర్తు చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో కార్యదర్శి మద్దుమాల కోటేశ్వరరావు, రోటేరియన్ గరిమిడి శ్రీనివాసరావు,మాదాల సాంబశివరావు,షేక్ రహమాన్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, బాల బాలికలు పాల్గొన్నారు.

## తెగుళ్ల విజృంభణ పట్ల అప్రమత్తంగా ఉండాలి

### తెల్లజొన్న పంటలను పరిశీలించిన ఏవో రాధ

పామూరు, మేజర్‌న్యూస్ : పంటలకు తెగుళ్లు విజృంభించకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ అధికారి కె. రాధ తెలిపారు.శుక్రవారం మండలంలోని బొట్లగూడూరు రైతు భరోసా కేంద్రంలో సాగు చేసిన తెల్లజున్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో తెల్లజొన్న, పచ్చజొన్న పంటలు సుమారు 3000 ఎకరాలలో సాగు చేశారన్నారు. పంటలలో కత్తెర పురుగు ఉధృతి ఉందని కత్తెర పురుగు నుండి పంటలను



రక్షించుకోవడానికి సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. నివారణకు సైనోసోడ్, ఎమామెక్టిన్ బెంజోయేట్ మందులను పిచికారి చేయాలన్నారు.

## చిరస్మరణీయుడు పొట్టి శ్రీరాములు

### రోటరీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 71 వ వర్ధంతి

అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరాయకొండ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 71 వ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం అద్దంకి పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ నందు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త, ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం



ప్రాణ త్యాగం చేసి అమరజీవి అయిన మహా పురుషుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మల్లాది శ్రీనివాసరావు, కార్యదర్శి చప్పిడి వీరయ్య, మాజీ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, దేవ పాలన, రఫీ, తమ్మన శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం, చుండూరి మురళి సుధాకర్, డివిఎం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతా

దర్శి, మేజర్ న్యూస్: దర్శి నగర పంచాయతీ ని అన్ని రంగాల లో అభివృద్ధి చేసి రాష్ట్రం లో ఆదర్శ మున్సిపాలిటీ గా తీర్చిదిద్దు తనని చైర్మన్ నారపుశెట్టి



పిచ్చయ్య అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని 13వ వార్డు లో సి. సి రోడ్డు నిర్మాణానికి శుక్రవారం చైర్మన్ భూమి పూజ చేశారు. 8లక్షల రూపాయలు నిధులతో సిమెంట్ రోడ్డు ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో డి. ఈ. రహీం ఎ. ఈ శ్రీనివాస్, కౌన్సిలర్ లు, బత్తుల తిరుపతయ్య, రామగిరి, దినకర్, తెలుగు యువత మీడియా కో ఆర్డినేటర్ బత్తుల శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మూగబోయిన ఉద్యమ గొంతుక

దర్శి, మేజర్ న్యూస్: యు. టి. ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, యం. ఎల్. సి సాబ్జి మృతి తో ఉద్యమ కెరటం, ఉద్యమం గొంతుక మూగపోయిందని యు. టి. ఎఫ్ మండల అధ్యక్షులు మీనిగా శ్రీను అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతిచిన్న వయస్సులో ఉపాధ్యాయ వృత్తిలో చేరి మండల స్థాయి నాయకత్వం నుంచి జిల్లా ,రాష్ట్ర స్థాయికి ఎదిగి అనేక పోరాటాల్లో తనదయిన ముద్రను వేశారు అన్నారు.,ప్రస్తుతం ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ యం. ఎల్. సి గా బాధ్యతలు మోస్తూ తనదయిన శైలిలో ముందుకు సాగుతున్న ఉద్యమ గొంతుక ,ఉద్యమ కెరటం కామ్రేడ్ సాబ్జీ గారు ఇఖ లేరు అనే వార్త హృదయాన్ని పిండేస్తుందన్నారు. అంగనవాడీ కార్యకర్తల ఉద్యమానికి సంఘీభావం తెలుపుటకు శుక్రవారం ఏలూరు నుంచి భీమవరం బయలుదేరగా ఉండి వద్ద ఎదురుగా వస్తున్న కారు బలంగా ఢీకొట్టడంతో సాబ్జీ మరణించటం జరిగిందని అన్నారు. ఆయన మరణం ఉద్యోగ ,ఉపాధ్యాయ ,కార్మిక వర్గాలకు తీరని లోటని ప్రధాన కార్యదర్శి పి ఖాసిం అన్నారు ఇటీవల రాష్ట్ర కౌన్సిల్ ఏలూరులో జరుగగా ఆసభలో సాబ్జీ అనేక అంశాలను ప్రస్తావించారని జిల్లా కార్యదర్శి డి. వెంకటరెడ్డి తెలియ జేశారు .ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు తిరుపతిస్వాములు ,సహాధ్యక్షులు అట్లూరి రామరావు ,కోశాధికారి కె రామరావు ,జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎల్. ఆర్ స్రవంతి ,మహిళా కార్యదర్శి వై. వి రాజేశ్వరి ,బి.రామాంజినేయలు ఘనంగా నివాళి అర్పించారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్, అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: విజయవాడలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆంధ్రరత్న భవన్ నందు సర్దార్ వల్లభాయ్ పటేల్, అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమంలో ఏపీసీసీ సభ్యులు ఎర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు పాల్గొని ఆ మహనీయులకు ఘనమైన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు భరతమాత ముద్దుబిడ్డ రాజ్యాంగ హక్కుల కమిటీ చైర్మన్ భారతరత్న, దివంగత కాంగ్రెస్ నేత సర్దార్ వల్లభాయ్ పటేల్ 73వ వర్ధంతి భారతదేశపు ఉక్కు మనిషిగా పేరు గాంచారన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 71 వర్ధంతి ఆంధ్ర రాష్ట్రంకోసం పోరాడిన వారిలో శ్రీరాములు అగ్రగణ్యులని గాంధీజీ నాయకత్వంలో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర



అవతరణకై మద్రాసులోని బులుసు సాంబమూర్తి గృహంలో 1952 అక్టోబర్ 19న శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష ఆరంభించి 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిందని ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు సాధనలో 1952 డిసెంబర్ 15 రాత్రి ఆశయం నెరవేరకుండానే ప్రాణత్యాగం చేసి అమరజీవి అయ్యారని ఆవేదన చెందారు. త్యాగ బుద్ధి అలవర్చుకోవడమే మనం వారికిచ్చే నీరాజనం ఆ త్యాగజీవి కీ.శే.పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం ఫలితంగా మనకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండెపి నియోజకవర్గ సమన్వయ కమిటీ మెంబర్ బొడ్డు సతీష్, యువజన కాంగ్రెస్ నాయకులు కైపు వెంకటకృష్ణారెడ్డి, మహిళా నాయకురాలు సునీత తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా శేషగిరిరావు



పొదిలి,మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైసీపీ వాణిజ్య విభాగం సంయుక్త కార్యదర్శిగా పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి, సమాజ సేవకులు యక్కలి శేషగిరిరావు ఎంపికయ్యారు. పార్టీ తనపై న మ్మకం ఉంచి, పదవి అప్పగించినందులకు ఆ పదవికి న్యాయం చేస్తానని ఆయన చెప్పారు. పదవి వచ్చేందుకు సహకరించిన ఆర్యవైశ్య సంఘం చైర్మన్ కుప్పం ప్రసాద్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే కేపి నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేపి కొండారెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డి, బూచేపల్లి శివప్రసాదరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# స్పందన విద్యాసంస్థకు బెస్ట్ స్కూల్ అవార్డ్

రాచర్ల, మేజర్‌న్యూస్ : బ్రెయిన్ ఫీడ్ అనే సంస్థ వారు దేశవ్యాప్తంగా ఉన్న స్కూల్స్‌లో అత్యుత్తమ విద్యనందిస్తూ విద్యార్థుల సమగ్ర ప్రగతికి కృషిచేస్తున్న అత్యుత్తమ స్కూల్స్ కు అందించే ప్రతిష్టాత్మక బెస్ట్ స్కూల్ అవార్డ్ రావడం ఈ సంవత్సరం స్పందన విద్యాసంస్థలను వరించింది. ఈ



అవార్డును హైదరాబాద్ హైటెక్ సిటీ నందు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో స్పందన విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి అందుకోవడం జరిగినది. అవార్డు తీసుకున్న అనంతరం పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్పందన విద్యాసంస్థలకు బెస్ట్ స్కూల్ అవార్డ్ రావడం గర్వకారణం అని, అలాగే ఈ అవార్డ్ సాధించుటకు నిరంతరం కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కొనియాడారు. స్పందన విద్యాసంస్థలలో విద్యార్థులకు చదువుతో పాటు వివిధ రంగాలలో నైపుణ్యం సాధించేందుకు అబాకస్, వేదిక్ మ్యాథ్స్, హ్యాండ్ రైటింగ్, స్పోర్ట్స్, స్పోకెన్ ఇంగ్లీష్ వంటి ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ, విద్యార్థులను అన్నీ రంగాలలో ముందుంచుతున్నందుకే ఇలాంటి ప్రతిష్టాత్మక అవార్డు మన స్పందన విద్యాసంస్థలకు వచ్చిందని తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును విద్యార్థినీ విద్యార్థులకు మరియు వారి తల్లితండ్రులకు కృతజ్ఞతా పూర్వకంగా అంకితం చేస్తున్నానని తెలియజేశారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని అంగన్వాడీలు తమ డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న సమ్మెలో శుక్రవారం నాడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు హాజరై వారికి సంఘీభావం తెలిపారు. ఈ



సందర్భంగా ఎరి క్షన్ బాబు మాట్లాడుతూ అంగన్వాడీలు తమ డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వానికి నోటీసు ఇచ్చి సమ్మె ప్రకటించి సమ్మె కొనసాగిస్తున్న నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని అందులో భాగంగా పుండు మీద కారం చల్లే విధంగా అంగన్వాడీ సెంటర్లను ఇతర అధికారులను పెట్టి తాళాలు పగలగొట్టి సైతంకార్యక్రమాలు సాగించడం దుర్మార్గమైన చర్య అని ఆయన దుయ్యబట్టారు. ఇదేవిధంగా ప్రభుత్వం తమ ధమన నీతిని ప్రదర్శిస్తే ఎందాకైనా పోరాటాలకు సంఘీభావం తెలియజేస్తామని లేదా త్వరలో మా ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అప్పుడు ఈ డిమాండ్లన్నింటిని నెరవేర్చడం జరుగుతుందని ఆయన వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు అంబటి వీరారెడ్డి బట్టు సుధాకర్ రెడ్డి షేక్ మాబు రావిక్రింది సుబ్బరత్నం దొడ్డశేషాద్రి మౌలాలి కొప్పుల వెంకటసుబ్బారెడ్డి మరియు సిఐటియు నాయకులు రఫీ అంగన్వాడి కార్యకర్తల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తల నిరసనకు మద్దతు తెలిపిన ఐక్యవేదిక

అద్దంకి, మేజర్ న్యూస్: స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద గత నాలుగు రోజులుగా జరుగుతున్న అంగన్వాడీ కార్యకర్తల ఆందోళన కార్యక్రమానికి ఏపీ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీస్ ఐక్యవేదిక మరియు ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి



రమేష్ బాబు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ లతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. కనీస వేతనం 26 వేలు మరియు భీమ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ఇవ్వాలన్నారు. పని భారం తగ్గించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడీల నిరసన కార్యక్రమాలకు ఆయా ప్రాంతాలలో తమ కమిటీ తరపున మద్దతు తెలుపుతూ అవసరమైతే సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక ఉపాధ్యక్షులు అంకం నాగరాజు, ట్రెజరర్ చిన్నుపల్లి నాగేశ్వరరావు, మంద జోసెఫ్, నక్కా కాంతారావు, చక్రవర్తి, బుజ్జిబాబు, ప్రభాకర్, జ్యోతి డేవిడ్, ఉప్పలపాడు శ్రీను, తదితరులున్నారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

**- కనిగిరి ఆర్డిఓ జాన్ ఇర్విన్, డీఎస్పీ రామరాజు**

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని గార్లపేట రహదారిలో శుక్రవారం శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డి.నరసయ్య ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన దివ్యాంగుల ఆశ్రమంను కనిగిరి ఆర్డీవో పాలపర్తి జాన్ ఇర్విన్, కనిగిరి డి.ఎస్.పి రత్నాకరం రామరాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మానవతా దృక్పథంతో దివ్యాంగులను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని కోరారు. దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, సకలాంగులతో సమానంగా దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఉండడం అభినందనీయమన్నారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఆశ్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులు నరసయ్యను ఈ సందర్భంగా అభినందించారు. దివ్యాంగులకు తమ చేతనైన సహకారం ఎల్లవేళలా అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.శివరామకృష్ణారెడ్డి, బిటిఏ జిల్లా అధ్యక్షులు దద్దాల శ్రీనివాసులు, జన విజ్ఞాన వేదిక కార్యదర్శి గయాజ్, కవి కొండ్రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, బిటిఏ మాజీ అధ్యక్షులు ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికి సంక్షేమ పథకాలు :ఎమ్మెల్యే బుర్రా

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని రామగో పాలపురం పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని



ముఖ్యమంత్రిని చేసుకుందామని విజ్ఞప్తి చేశారు ప్రభుత్వం నుండి ప్రజలకు అందుతున్న ఆర్థిక లబ్ధి వివరాలను వివరిస్తూ స్థానిక సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాతపూడి సుకుమార్, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది వైయస్సార్ పార్టీ నాయకులు మండల వైసీపీ కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, నాగూర్ యాదవ్, సింగిల్ విండో అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ నెంబర్ పెరుగు మురళీకృష్ణ, జార్జి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవా సహాయం, గన్నవరం ఎంపీటీసీ మేరీ పుష్పావతి, వెంకట్రామయ్య, ఎలుక నారాయణ యాదవ్, గంజి రవీంద్రారెడ్డి, వైఎస్ఆర్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆందోళనకు యుటిఎఫ్ మద్దతు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సమగ్రశిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆందోళనకు ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ సంపూర్ణమద్దతు ఇస్తున్నట్లు పలువురు యుటీఫ్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా సమగ్రశిక్ష ఉద్యోగుల ఆందోళనకు పూర్తి మద్దతిస్తామని యూటీఎఫ్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జె.వెంకటరావు, సురేష్, శ్రీనివాసులు, వీరాంజనేయులు, పాదుషా, సాంబశివరావు, వెంకటేశ్వర్లు, నాగేంద్రరావు, పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

# సమగ్రశిక్ష ఉద్యోగులకు ఏపిటిఎఫ్ సంపూర్ణ మద్దతు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులకు గత నాలుగు నెలల నుండి జీతాలు చెల్లించకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగస్తుల డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని కోరుతూ సమగ్రశిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు తలపెట్టిన ఆందోళనకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ఏపీటీఎఫ్ సిఎస్ పురం మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు, జె.ఎస్.ఆనంద్ బాబు, జిల్లాకార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ తెలియజేశారు. సమగ్రశిక్ష ఉద్యోగులకు ఎంటియస్‌ను వర్తింపజేయాలని, ఫీల్డ్‌లో తిరగడానికి రవాణా ఖర్చులు చెల్లించాలని, ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాదయాత్ర ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాటప్రకారం ఒప్పంద ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరణ చేయాలని సమగ్రశిక్ష ఉద్యోగులు కోరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆందోళనకు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ తరపున సంపూర్ణమద్దతు ప్రకటిస్తున్నట్లు ఏపిటిఎఫ్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.రవీంద్ర, జిరామకృష్ణ, కె.చెన్నయ్య, అహ్మద్, ఎలికా శ్రీను, వహీద్, నరసయ్య, సమగ్ర శిక్ష ఉద్యోగులు దీప్తి, సతీష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ప్రకాశం క్రీడాకారులు సత్తా

### అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : డిసెంబర్ 9, 10 తేదీలలో తిరుపతిలో జరిగిన 42వ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రకాశం జిల్లా నుంచి 25 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వివిధ కేటగిరీలలో కలిపి వీరు 58 మెడల్స్ సాధించారు. 30ఏళ్లు పైబడిన ఎవరైనా ఈ పోటీలలో పాల్గొనడానికి అర్హులే. వచ్చే ఫిబ్రవరిలో పూణేలో జరిగే జాతీయస్థాయి పోటీలలో రాష్ట్రం నుంచి మొత్తం 380 మంది పాల్గొంటుండగా వీరిలో ప్రకాశం జిల్లా నుంచి 20 మంది ఉన్నట్లు ట్రైనర్స్ తెలిపారు. కాగా తిరుపతిలో జరిగిన పోటీలలో విజేతలైన వారిని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్‌కుమార్ శుక్రవారం అభినందించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆరికట్ల సుమతి, ప్రకాశంజిల్లా సెక్రెటరీ పి.శివశంకర్ తదితరులు ఉన్నారు. జాతీయ స్థాయి పోటీలలోనూ రాణించాలని క్రీడాకారులను కలెక్టర్ ఉత్సాహపరిచారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం



ఒంగోలు, మేజర్‌న్యూస్: అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగంతో తెలుగు ప్రజల కోసం సాధించిన రాష్ట్ర అభివృద్ధికి మనందరం కలిసికట్టుగా కృషి చేయాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం ఒంగోలులోని సి.వి.ఎస్. రీడింగ్ రూమ్ సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి ఒంగోలు మేయర్ గంగాడు సుజాత, పి.డి.సి.సి. బ్యాంక్ ఛైర్మన్ వై.ఎం. ప్రసాద్ రెడ్డిలతో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి దానిని సాధించిన ఘనత పొట్టి శ్రీరాములుకే దక్కుతుందన్నారు. ఆయన ఆశయ స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభుత్వం నేడు పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి. సంక్షేమ అధికారి అంజల, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఏ.ఎం.సి. ఛైర్మన్ కట్టా రామచంద్రరావు, తహశీల్దార్ మురళి, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు పాల్గొన్నారు.

### జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా 71వ వర్ధంతి

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కొరకు అమరజీవి త్యాగం చిరస్మరణీయమని జిల్లా అడిషనల్ ఎస్పీ కె. నాగేశ్వరరావు అన్నారు. అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీరాములు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌బి డిఎస్పీ బి.మరియా దాసు, డిపివో ఏవో యం. సులోచన, డిసిఆర్బి సిఐ భీమానాయక్, ఆర్ఐ శ్రీహరిరెడ్డి, డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజ సేవలో ఆర్యవైశ్యులు ముందుండాలి

**మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములును ఆదర్శంగా తీసుకోవాలి**

**ముండ్లమూరులో పొట్టిశ్రీరాములు బస్సు షెల్టర్ ప్రారంభోత్సవంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు**



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: సమాజంలో తోటి వారికి సహాయ పడుతూ, సమాజాసేవలో ఆర్యవైశ్యులు ముందుండాలని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. ముండ్లమూరులోని పొట్టిశ్రీరాములు బస్సు షెల్టర్‌ను మాజీ మంత్రి శిద్దా రాఘవరావు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మహనీయులు జయంతి, వర్ధంతి రోజున వారిని స్మరించుకోవటం అనేది వారికి అర్పించే ఘన నివాళి అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు మహాత్మాగాంధీ బ్రిటిష్‌లోకి ఎదురొడ్డి తన ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా అంగ్లేయులు గుండెల్లో నిదురపోయిన వ్యక్తి మహాత్మాగాంధీ అన్నారు. ఆంధ్రుల గుర్తింపు కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు అన్నారు. ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండి రాజకీయాలలో రాణించాలని కోరారు. సంఘానికి, ప్రజలకు సేవ చేయటం లో తానెప్పుడు ముందు ఉంటానని అన్నారు. ముందుగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పులికొండ శ్రీనివాసరావు, బొగ్గారపు సుబ్బారావు, కొల్ల భాస్కర్, చందోలు మణికంఠ కోట వెంకటేశ్వర్లు, అమర ప్రసాద్, తెల్లాకుల శ్రీనివాస్, గునుపూడి సుబ్రహ్మణ్యం గార్ల పాటి వెంకట శ్రీనివాస్, గార్లపాటి సత్య నారాయణ, అచ్యుత్ ప్రకాష్, మితింటి పుల్లారావు, గార్లపాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**శిద్దాకు జన నీరాజనం...**

ముండ్లమూరులో బస్సు షెల్టర్ ప్రారంభోత్సవానికి వచ్చిన మాజీ మంత్రి శిద్దా రాఘవ రావును శంకరాపురం వద్ద ప్రజలు వాహనాలు అపి మాట్లాడారు. ఆయన అందరిని ఆప్యాయంగా పలకరించి యోగ క్షేమం అడిగి తెలుసుకున్నారు. తాళ్లూరు రోడ్డులో పూల మాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీలకు అతీతంగా నాయకులు మాజీ మంత్రి శిద్దా రాఘవరావును కలిశారు.

## శ్రీహరిహరక్షేత్రంలో 17 నుంచి ధనుర్మాస వ్రత మహోత్సవాలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: శ్రీ హరిహర క్షేత్రంలో ఈ నెల 17 నుండి జనవరి 14 వరకు జరగనున్న ధనుర్మాస వ్రత మహోత్సవాల పోస్టర్‌ను మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు ఒంగోలులోని వారి నివాసంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, టీటీడీ పాలక మండలి సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ దంపతులు, శిద్దా వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ ధనుర్మాస వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తునట్లు తెలిపారు. డిసెంబర్ 16న రాత్రి 12.34 నిముషాలకు ధనుస్సు సంక్రమణంలో ధనుర్మాస వేడుకలు శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రారంభం అవుతాయని, జనవరి 14 వ తేదీ శ్రీ గోదాదేవి సహిత శ్రీ రంగనాథ స్వామి తిరు క్ష్లల్యాణం, జనవరి 29 వ తేదీ 16 రోజుల పండుగతో ధనుర్మాస వేడుకలు ముగిస్తాయని ఆలయ అర్చకులు తెలిపారు. శ్రీ హరిహర క్షేత్రంలో జరిగే ధనుర్మాస వ్రత మహొత్సవంలో భక్తులు పాల్గొని శ్రీ రంగనాథ స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఆలయ ధర్మకర్తలు తెలియజేశారు.

## ప్రభుత్వం దిగి రావాల్సిందే....

**న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు ఉద్యమం ఆగదు**

**అంగన్‌వాడీ సెంటర్లలో తాళాలు పగలగొట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**ఒంగోలులో నల్ల చీరల ధరించి అంగన్‌వాడీలు నిరసన ప్రదర్శన**

**4వ రోజుకు చేరిన అంగన్‌వాడీల నిరవధిక సమ్మె**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ దిగి వచ్చి మా న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేంత వరకు ఉద్యమం ఆగదని అంగన్ వాడి వర్కర్స్ యూనియన్ హెచ్చరించింది. అంగనవాడి సెంటర్లో తాళాలు పగలగొట్టిపై చర్యలు తీసుకోవాలని నిరసన ప్రదర్శన చేపట్టి, ఒంగోలు డిప్యూటీ తాసిల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ముందుగా స్థానిక ఒంగోలు పిడి కార్యాలయం వద్ద అంగనవాడి వర్కర్స్ నిరవధిక సమ్మె నాలుగో రోజు ప్రారంభానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి సమస్యలు పరిష్కరించ కుండా అంగన్వాడి సెంట్రల్ పైన దొంగలు రాత్రిపూట పడుతున్నారు. కానీ పట్టపగలు రెవిన్యూ అధికారులు సచివాలయం తోటి సచివాలయం తోటి ఉద్యోగుల తోటి అంగన్వాడి సెంట్రల్ పైన తాళాలు పగలకొట్టి భయాందోళన గురిచేస్తున్నారు. ఈ ద్వారా అద్దెల ఇళ్లల్లో ఉంటున్న అంగన్వాడి సెంటర్లో యజమానులు అంగన్వాడి సెంటర్‌ని తీసేయాలని చెప్తున్నారు వేల రూపాయలు తలుపులు పగలకొట్టి నష్టపరిహారం చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డికి సమస్యలు పరిష్కరించకుండా రౌడీయిజం చేస్తే అంగన్వాడి వర్కర్స్ ఊరుకోరని సమస్యలు పక్కన గురి చేస్తే ఉద్యమ తీవ్రత పెంచుతామని హెచ్చరించారు. ఎస్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అయ్యప్ప రెడ్డి, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు అత్తింటి శ్రీనివాసరావు అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని న్యాయమే డిమాండ్లు పరిష్కారానికి జరిగే పోరాటానికి ప్రత్యక్షంగా పోరాటానికి నా మద్దతు కూడా ఉంటుందని తెలియజేశారు. సమాజ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టిడిపి ,వైసిపి ప్రభుత్వాలు అంగన్వాడి సమస్యలపై పూర్తిగా వైఫల్యం చెందారు ఈరోజు అంగన్వాడి స్కీం కింద పనిచేసే ఆశ, ఆర్పీలు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు.

**నల్ల చీరలు ధరించి భారీ నిరసన ప్రదర్శన....**

పిడి ఆఫీస్ నుండి నెల్లూరు బస్టాండ్ కలెక్టరేట్ మీదుగా నల్ల చెరువు నుంచి నల్ల చీరలు ధరించి అంగనవాడి సెంటర్లో తాళాలు పగలకొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రదర్శన చేశారు. ర్యాలీ అనంతరం ఒంగోలు డిప్యూటీ తాసిల్దారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి. మహేష్ మాట్లాడుతూ అంగన్వాడీ సమస్యలు పరిష్కరించకుండా రెవెన్యూ అధికారులు సచివాలయ ఉద్యోగులు 13 14వ తేదీ అనగా నిన్నటి రోజున ఉదయం 10 గంటలనుండి రాత్రి 8 గంటల వరకు ఒంగోలు అర్బన్‌లో ఉన్న అంగన్వాడి సెంటర్‌కి వెళ్లి తాళాలు పగలగొట్టారు వేల రూపాయలు తలుపులు ధ్వంసం చేశారు. వాళ్ల పైన చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ సమస్యలు న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని, అట్లాగే ఈ దాడుని ఖండిస్తూ ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ధర్నా శిబిరానికి యూనియన్ నగర్ నాయకులు సిహెచ్ జ్యోతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర కార్యదర్శి కెవి సుబ్బమ్మ ప్రశాంతి, హేమీమా, పద్మ శేషమా, నిర్మల, శ్రీదేవి, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మోకాళ్లపై నిలుచుని నిరసన

### - నాలుగో రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

మద్దిపాడు, మేజర్‌న్యూస్: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు మోకాళ్లపై నిలుచునే తమ నిరసనను తెలియజేశారు. మండల కేంద్రమైన మద్దిపాడులో నిర్వహించిన అంగన్వాడీల నిరవధిక సమ్మె శుక్రవారం నాలుగో రోజుకు చేరింది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నిన తమ సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మార్వో రజిని కుమారికి అంగన్వాడీలు వినతి పత్రం అందజేశారు. ఈ సమ్మెకు మద్దిపాడు అంగన్వాడి ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి నాతాని ధనలక్ష్మి అధ్యక్షత వహించారు. సమ్మెలో సిఐటియు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు, మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి, ప్రాజెక్టు అధ్యక్షురాలు ఎన్.జయప్రద, రజిని, రాధా, ప్రమీల, ఆదిలక్ష్మి, మేరీ, ప్రభావతి, శారద, కళ్యాణి, మద్దిపాడు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## తమ్మినేనికి సుజాతకి జడ్పీటిసి కస్తూరి రెడ్డి అభినందనలు

కనిగిరి, మేజర్‌న్యూస్: వైస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శిగా నియమితులైన తమ్మినేని సుజాత శ్రీరామ్ రెడ్డిని కనిగిరి జడ్పీటీసీ సభ్యులు మడతల కస్తూరి రెడ్డి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపి ప్రభుత్వంలో మహిళలకు సముచిత స్థానం కల్పిస్తూ సంక్షేమ పథకాలన్నీ మహిళల పేరు మీద మంజూరు చేస్తున్న ఘనత వైయస్సార్ ప్రభుత్వం జగనన్నకే దక్కిందన్నారు. 2024లో తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకునే బాధ్యత రాష్ట్ర మహిళలపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కల్లూరి రామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, వైసీపి నాయకులు యాళ్ల కృష్ణారెడ్డి, ద్వారాశీల శేషురెడ్డి, మార్తల వెంకటేశ్వర రెడ్డి, కోడూరి పెద్దిరెడ్డి, తమ్మినేని ఉమాశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు

కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక వైయస్సార్ భవనంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహానీయుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైన ఆ మహానీయుడు మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస కోసం జీవితాంతం కృషి చేసారని కొనియాడారు. అనంతరం బొడ్డు చావిడి దగ్గర ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఎంపిపి దంతులూరి ప్రకాశం, రాష్ట్ర మహిళా కార్యదర్శి సుజాత, ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, రామనబోయిన శ్రీనివాసులు, డాక్టర్ మురళి, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, మాణిక్యరావు, దేవకి వెంకటేశ్వర్లు మాదాల సూరిబాబు, మాదాల సుబ్బారావు, దేవరాజ్, వి.వెంకటేశ్వర్లు, అరుణోదర్, నక్క రామకృష్ణ, నాలి వెంకటేశ్వర్లు, మన్సూర్, మురళి, మాలి, బొట్టు శ్రీనివాసులు, డాక్టర్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.



## డిమాండ్లు పరిష్కరించాలని అంగన్వాడీ సిబ్బంది ఆందోళన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా శుక్రవారం స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కనీసవేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని రిటైర్మెంట్ తరువాత పింఛన్ 5లక్షలు ఇవ్వాలని భీమాసౌకర్యం కల్పించాలని అంగన్వాడీ సిబ్బందికి తగిన గుర్తింపు ఇవ్వాలని తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. అనంతరం స్థానిక తహశీల్దార్ షేక్ నాగుల్ మీరాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.



## జెఎన్‌టియుకె ఆర్చరీ పోటీల్లో పేస్ విద్యార్థికి ప్రథమస్థానం

టంగుటూరు, మేజర్‌న్యూస్: ఈనెల 8వ తేదిన విజయవాడ అమృతసాయి ఇంజనీరింగ్ కాలేజీలో జెఎన్‌టియుకె పురుషుల ఆర్చరీ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో పేస్ కాలేజీలో ఎంబిఎ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి బి.గోపిచందు అద్భుత ప్రదర్శన కనపరచి ప్రథమస్థానాన్ని సాధించాడు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థిని ప్రసంగిస్తూ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ గెలుపొందిన విద్యార్థి ఈనెల 19 నుండి 22 వరకు గురుకాసి విశ్వవిద్యాలయాల ఆర్చరీ పోటీల్లో పాల్గొని అందులో విజయం సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.జివికె మూర్తి, డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ డా.ఆర్.వీరాంజనేయులు, ఏఓ యం.రమణ బాబు, యంబిఎ విభాగాధిపతి డా.జోస్ మేరి, ఫిజికల్ డైరెక్టర్స్ పాల్గొన్నారు.



## 13 అంగన్వాడీ కేంద్రాలు స్వాధీనం

### - తహసిల్దార్ వర కుమార్

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: అంగన్వాడి సిబ్బంది తమ డిమాండ్స్ తీర్చాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడి కేంద్రాలను మూసివేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల తహసిల్దార్ డీ.వర ప్రసాద్ బేస్తవారిపేటలోని 13 అంగన్వాడి కేంద్రాలను స్వాధీనం చేసుకొని సచివాలయ సిబ్బందికి అప్పగించారు. అంగన్వాడి పిల్లలకు పౌష్టికాహారం అందిం చాలని ఉద్దేశంతోనే ఈ చర్యలు తీసుకుంటున్నట్టు వర కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేంద్ర, నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## 18న గ్రాండ్ సెమీ క్రిస్మస్

### - వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన ఎరిక్షన్ బాబు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల క్రిస్టియన్ పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ సోమవారం ప్రసాద్ ఆసుపత్రి పక్క మైదానంలో నిర్వహించనున్న గ్రాండ్ సెమి క్రిస్మస్ వేడుక వాల్ పోస్టర్లను ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ మేరకు శుక్రవారం పెద్దదోర్నాల్లో జరిగిన కార్యక్రమంలో గ్రాండ్ సెమీ క్రిస్మస్ వాల్పోస్టర్లను గూడూరి ఎరిక్షన్ బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. పాస్టర్ల సంఘం మండల గౌరవాధ్యక్షుడు పాస్టర్ బొప్పూరి ప్రభుదాస్ మాట్లాడుతూ లోక రక్షకుడుగా అవతరించిన ఏసుక్రీస్తు జన్మను క్రిస్మస్‌గా జరుపుకునే గ్రాండ్ సెమి క్రిస్మస్ పండుగను క్రైస్తవులు ప్రజలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అంబటి వీరారెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, రావిక్రింది సుబ్బరత్నం, షేక్ మాబు, జడి లక్ష్మయ్య, లింగాల అబ్రహం, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, తంగిరాల చెన్నారెడ్డి, నాగేళ్ల సత్యనారాయణ, పటాన్ ల్యాబ్ ఖాన్, కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్, చంటి, షేక్ వలి, పాస్టర్లు పాల్గొన్నారు.



## అక్రమ కట్టడాలు తొలగించి అభివృద్ధికి సహకరించండి

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో అనుమతులు లేకుండా డ్రైనేజీ కాలువలపై అక్రమ కట్టడాలు నిర్మించినట్లయితే ప్రభుత్వపరంగా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం కనిగిరి పట్టణంలోని 16వ వార్డులో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పర్యటించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ రోడ్లకు ఇరువైపులా డ్రైనేజీ కాలువలను అక్రమించి నిర్మాణాలు చేపట్టడం వల్ల డ్రైనేజీకి ఇబ్బంది కలుగుతుందన్నారు. డ్రైనేజీ కాలువలపై కట్టిన కట్టడాలను తొలగించాలని యజమానులకు సూచించారు. నూతన ఇండ్ల నిర్మాణాలకు ప్లాన్ అప్రూవల్ తీసుకోవాలన్నారు. అలా అప్రూల్ లేకుండా నూతన గృహాలు షాపులు నిర్మించినట్లయితే ప్రభుత్వ పరమైన చర్యలతో నోటీసులు దాఖలు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పులి విజయలక్ష్మి శ్రీనివాసులు రెడ్డి, నేతాజీ కళాశాల అధినేత ముక్కు కృష్ణారెడ్డి, సచివాలయం సిబ్బంది, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీల నిరసనకు మద్దతు తెలిపిన తెదేపా నేతలు

అద్దంకి, మేజర్ న్యూస్: కొరిసపాడు మండల రెవెన్యూ కార్యాలయం వద్ద గత నాలుగు రోజులుగా జరుగుతున్న అంగన్వాడీల నిరసన కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నేతలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా మండల పార్టీ అధ్యక్షులు జయ కృష్ణ మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు అబద్ధపు హామీలను ఇచ్చి గద్దెనెక్కిన జగన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన మాట తప్పడని న్యాయబద్ధమైన కనీస వేతనాలు చెల్లించాలని మహిళలు రోడ్డు ఎక్కితే ఈ ప్రభుత్వానికి చలనం లేదన్నారు. రాష్ట్రంలో అంగన్వాడీ సమస్యలను పెడచెవున పెట్టి నిరంకుశ పాలన సాగిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో గద్దె దింపాలని, అంగన్వాడీలకు తెదేపా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జయ కృష్ణ తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## అంగన్‌వాడీలు నల్ల చీరలతో నిరసన

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: నల్ల చీరలతో నిరసన అంగనవాడీ లసమస్యల మీద నాలుగవ రోజు శుక్రవారం వెలిగండ్ల ప్రాజెక్టు కార్యాలయంలో నందు సమ్మె జరిగినది. ఈ సమ్మెను ఉద్దేశించి ప్రాజెక్టు నాయకురాలు సిహెచ్ రఫియా మాట్లాడుతూ మా డిమాండ్ల మీద శాంతియుతంగా మేము సమ్మె చేసుకుంటుంటే వివిధ డిపార్ట్మెంట్ వారు మా సెంటర్ల తాళాలు పగలగొట్టి స్వాధీనం చేసుకోవటం చాలా హేయమైన చర్య అని వారన్నారు. ఇది మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. మా కోరికల మీద గత నాలుగు సంవత్సరాల నుంచి అనేక దఫాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళున్న సమస్యలు తీరలేదని గద్యంత్రము లేక మేము సమ్మెబాటలోకి వచ్చామని మా డిమాండ్స్ ప్రభుత్వపరంగా చర్చలు జరిపి విఫలము చేశారని మాకు రావలసినటువంటి కోరికల మీద మేము అడుగుతున్నాం తప్పక దయాదక్షణల మీద మేము అడగటం లేదని కానీ మమ్మల్ని వేధింపులకు గురి చేసి తాళాలు పగలగొట్టి ఇలాంటి చర్యకి దిగుతారని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఇది ఇది మాయని మచ్చ అని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటి యునాయకులు రాయల మాలకొండయ్య, అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ప్రమీల, నాగేంద్రమ్మ, సలోమి, రెడ్డెం తిరుపతమ్మ, పెద్దక్క, అనురాధ, రేఖ, రమాదేవి, మల్లేశ్వరి, వెంకట లచ్చుమ్మ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్ వాడీ సమస్యలు పరిష్కరించాలని నిరసన

దర్శి, మేజర్ న్యూస్: రాష్ట్రం లోని అంగన్వాడీ లని జగన్ సర్కార్ మోసం చేసిందని ఎన్నికల సమయం లో ఇచ్చిన వాగ్దానాలు ను నెరవేర్చకుండా వేధింపు లకు గురి చేస్తున్నదని అంగన్వాడీ నాయకులు పేర్కొన్నారు. అంగన్ వాడీ సమ్మె 4వ రోజు దర్శి లో నల్లరిబన్లు నోటికి కట్టుకుని , నల్ల చీరలతో నిరసన ప్రదర్శన నిర్వహించి యంపిడిఓ ఆఫీసు వద్ద నిరసన తెలిపి అక్కడ ఉన్న అంభేద్కర్ , గాంధీజీ విగ్రహాలకు వినతి పత్రాలు ఇచ్చారు . ఈ సందర్భంగా జరిగిన సభలో అంగన్ వాడీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి బాదిరెడ్డి అచ్చమాంబ మాట్లాడుతూ శాంతియుతంగా మేం గత 4 రోజులుగా ఆందోళనలు చేస్తున్న ప్రభుత్వం చర్చలు జరపకుండా సెంటర్ కి వచ్చి దౌర్జన్యంగా తాళాలు పగల కొట్టి , బెదిరింపులు దిగుతున్నారని , మేం ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుచున్నామని , ఇతర ఉద్యోగులను పోటీగా




తీసుకువస్తే ఎలా అని దినిని ఐక్యంగానే ఎదుర్కొంటామని సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని అమె అన్నారు. దరిశి ఐ. సి. డి. ఎస్ ఆఫీసు వద్ద నుంచి నిరసన ప్రదర్శన ప్రారంభించి అద్దంకి రోడ్డు , చౌటపాలెంరోడ్డు ,యంపిడిఓ ఆఫీసు వద్దకు నల్ల రిబన్లు , నల్ల చీరలు దరించిన కార్యకర్తలు , అయాలు పాల్గొని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని , సెంటర్స్ పై అధికారుల దౌర్జన్యం అపాలని , సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని నినాదాలు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం నిర్లష్యానికి వ్యతిరేకంగా , అంగన్ వాడీ కార్యకర్తలు హక్కులను,రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ , గాంధీజీ విగ్రహాలకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. సిఐటియు , రైతు సంఘం , అంగన్ వాడీ నాయకులు తాండవ రంగారావు , బోడపాటి హనుమంతరావు , సందు వెంకటేశ్వరరావు , ఉప్పు నారాయణ , షేక్ కాలే భాషా , అంజమ్మ , సుజాతా , తిరపతమ్మ , వెంకటరమణ , అజిత , విజయరాణి , రాజ్యలక్ష్మి , పార్వతి , సుశీలా , లక్ష్మిదేవి పాల్గొన్నారు.

## లీడ్ డిజిటల్ స్కూల్ మూసివేత



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆలస్యంగా వెలుగు చూసిన వైనం గిద్దలూరు పట్టణంలో బహుళ అంతస్తుల భవనం (జి7)లో విద్యాశాఖ అనుమతులు లేకుండా విశ్వభారతి స్కూల్ యజమాన్యం నిర్వహిస్తున్న లీడ్ డిజిటల్ పాఠశాల మూత పడింది. ఉన్నత స్థాయి ఆదేశాల మేరకు రెండు వారాల క్రితమే గిద్దలూరు ఎంఈఓ కావడి వెంకటేశ్వర్లు లీడ్ డిజిటల్ స్కూల్‌ను మూయించినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ లీడ్ డిజిటల్ స్కూల్‌లోని విదార్థుల నుండి అధిక మొత్తంలో వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిసింది. అనుమతులు లేకుండా డిజిటల్ స్కూల్ నిర్వహిస్తున్న విషయమై విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదులు అందడంతో ఎంఈఓ కావడి వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా డిజిటల్ స్కూల్ నిర్వహించడం నేరమని తక్షణమే స్కూల్ మూసివేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా విశ్వభారతి స్కూల్ యాజమాన్యం ఎంఈఓపై రాజకీయ ఒత్తిడి తెచ్చింది. మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కావడి వెంకటేశ్వర్లు రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా లీడ్ డిజిటల్ స్కూల్‌ను మూసి వేయించారు.

## ఏఎంసీ చైర్మన్‌గా సాల్మన్ రాజు బాధ్యతలు స్వీకరణ



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సీనియర్ న్యాయవాది చింతగుంట్ల సాల్మన్ రాజు శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజును సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ నాయకుడు, ఎస్సి కులానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఏఎంసీ పదవీ బాధ్యతలు స్వీకరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు, జగనన్న ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన పదవులు ఇస్తున్నారని, అన్ని కులాలను, రాజకీయంగా ఎంతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న ప్రతి వ్యక్తిని, ప్రతి నాయకుడిని గుర్తించుకుంటానని వారికి పూర్తిస్థాయిలో న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తానని చెప్పారు.మంచి మంచి పదవులు ఇప్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, డాక్టర్ పి.మురళీ కృష్ణ, కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీను, రామనబోయిన శ్రీనివాస్, టి.సుజాత, మాణిక్యరావు, పిసిపల్లి ఎంపీపీ జఫన్యా, వేల్పుల వెంకటేశ్వర్లు, డి.రాజీవ్, దాసరి మురళి, దేవరాజ్, డాక్టర్ రసూల్, బొట్టు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యులు విద్యాసాగర్ కి సన్మానం



మార్టూరు,మేజర్ న్యూస్:అఖిల భారత పారంపర్య వైద్య మహాస ంఘం అనకా పల్లిలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.దీనిలో భాగంగానే ఉత్తమ వైద్య సేవలు, అనేక గ్రామాలలో ఆయుర్వేద అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ విద్యా సాగర్ ని, అవార్డులు మరియు సర్టిఫికెట్లతో ఘనంగా సత్కరించారు.వీరితో పాటు డాక్టర్ జెవి రమేష్ కి గౌరవ ఉపాధ్యక్ష పదవిని ఇచ్చి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పివిఎంఎస్ అధ్యక్షులు చంద్రశేఖర్ రాజు (పుత్తూరు రాజు) అధ్యక్షత వహించారు.

# ఉపాధి కూలీల ద్వారా గ్రామాల అభివృద్ధి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: గ్రామాలలో ఉపాధి పని చేసుకుంటున్నా ఉపాధి కూలీలు చేసే పని ఆ పని గ్రామాలకు అభివృద్ధి కోసమే ఉపయోగపడే విధంగా పనిచేసుకోవాలని రాష్ట్ర జాయింట్ కమిషనర్ డాక్టర్ అశోక్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం మండల పరిధిలోని పాలేటిపాడు గ్రామంలో సచివాలయం పరిధిలో మహాత్మ జాతీయ ఉపాధి కూలీలతో ముఖాముఖి కార్యక్రమం శుక్రవారం సచివాలయ పరిధిలో నిర్వహించారు. అయితే మీ గ్రామంలో గతంలో చేసిన ఉపాధి పని ఎంతవరకు పూర్తి అయిందని ఉపాధి కూలీలను జాయింట్ కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అయితే ఈ సంవత్సరం కొత్త పనులు గ్రామాల్లో గుర్తించారా లేరా అని ఉపాధి కూలీలను సమక్షంలో క్షేత్రస్థాయి సిబ్బందిని కమిషనర్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా జిల్లా పిడి సీనా రెడ్డి మాట్లాడుతూ 2024-25 సంవత్సరాల సంబంధించి గ్రామంలో కొత్త పనులు గుర్తించడం జరిగిందని త్వరలో ఈ పనులు ప్రారంభిస్తామని కమిషన్ ముందు వెల్లడించారు. అయితే కూలీలు గతంలో చేపట్టిన పనులకు పెండింగ్లో వేతనాలు ఏమైనా ఉన్నాయా అని ఉపాధి కూలీలను అడిగి తెలుసుకున్నారు అయితే చేసే పని కొలతల ప్రకారం పని చేస్తే కూలీలకు వేతనం వస్తుందని మరోసారి గుర్తు చేశారు. అయితే పని ప్రదేశాల్లో మౌనిక సదుపాయం తప్పనిసరిగా అందిస్తున్నారా లేదా అని ఉపాధి కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా కొత్త పనులు మీకు కావాల్సిన పనులు గ్రామాల అభివృద్ధి పనులు కావాలంటూ ఉపాధి కూలీలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది మాస్టర్ రోల్ వేసేటప్పుడు బినామీ పేర్లు ఎటువంటి పరిస్థితులైన అవినీతి అక్రమాలు చేపడితే చర్యలు కూడా కఠినంగా ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈయన వెంట జిల్లా పిడిసినారెడ్డి ఎంపీడీవో కే.జలజాక్ష్మి, ఈసీ సిహెచ్ కోటేశ్వరరావు, ఏపీఓ కే.నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రజిని పాల్గొన్నారు.

# జడ్పి కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: పాత జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరం నందు పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం వారు నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు పంచాయితీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం సభ్యులు, జిల్లా ప్రజా పరిషత్ ఉద్యోగులు హాజరయ్యారు. అందరికీ సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసి అందరి సమక్షములో ముఖ్య అతిధి జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు బి.వెంకాయమ్మ కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంకు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణాధికారి బి.జాలి రెడ్డి, ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి సి.హెచ్.హనుమంతరావు, అకౌంట్స్ అధికారి శ్రీనివాస రెడ్డి, పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సి.హెచ్.విద్యా సాగర్ రెడ్డి, కార్యదర్శి పి.కిరణ్ కుమార్, పరిషత్ మాజీ అధ్యక్షులు పిట్టు శ్రీనివాస రావు, స్టేట్ కౌన్సిలర్ చల్లా వీరా రెడ్డి, రాష్ట్ర పంచాయితీ రాజ్ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు బండి శ్రీనివాస రావు, డి.యల్.డి.ఓ ఉషారాణి, కార్యాలయ పరిపాలనాధికారులు సత్యం రెడ్డి, విజయ లక్ష్మి, సుశీల, రహమాన్, రవి ప్రసాద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తదుపరి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు బి.వెంకాయమ్మ, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి.జాలి రెడ్డి, ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి సి.హెచ్.హనుమంతరావు, వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## తైవాన్ జామ పంటను పరిశీలన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పాలెం గ్రామంలో రైతులు 17 మంది రైతులు సాగుచేసిన దైవం జామ పంటను రాష్ట్ర జాయింట్ కమిషనర్ డాక్టర్ అశోక్ కుమార్ శుక్రవారం పరిశీలించారు తొలుత రైతులు ఈ పంట సాగు చేసుకునేందుకు ఐదు ఎకరాలు లోపు ఉన్నవారిని గుర్తించి ప్రభుత్వం నుంచి వస్తున్న సబ్సిడీ రాయితీ ద్వారా రైతులు తైవాన్ జామ పన్ను సాగు చేసుకోవచ్చని రాష్ట్ర జాయింట్ కమిషనర్ అశోక్ కుమార్ వెల్లడించారు అయితే ప్రభుత్వం నుంచి వస్తున్న సబ్సిడీ రాయితీలను ప్రతి రైతు సదివినియోగం పంచుకోవాలన్నారు. అయితే మహాత్మా జాతీయ ఉపాధి హామీ ద్వారా రైతులకు ఈ సబ్సిడీ రాయితీ వర్తిస్తుందని రైతులకు అవగాహన కల్పించారు అయితే ఈ పథకం రైతులు వాటిని ఏ విధంగా వాడుకోవాలో వాటిపై సద్ధ వహించి ప్రతి రైతు తన సొంత పొలంలోని దైవం జామ పంటను సాగు చేసుకోవచ్చన్నారు. ఈ పంట మూడు సంవత్సరాలు వరకు రైతులకు చేతికి వస్తుందని సుమారు ప్రతి రైతు ఈ తైవాన్ జామ పంట సాగు చేసుకునేందుకు అయ్యే ఖర్చు సుమారు రెండు లక్షల వరకు ఉంటుందని మిగిలిన సబ్సిడీ ద్వారా రైతులకు ప్రభుత్వమే వర్తిస్తుందని మరోసారి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. గ్రామంలో రైతులు సాగుచేసిన దైవాన్ జామ పంట సాగులను క్షుణ్ణంగా పరిశీలించారు. అయితే ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా ఈ పథకం వర్తిస్తుందని మరోసారి రైతులకు అవగాహన కల్పించారు అయితే గ్రామాలలో ఉన్న క్షేత్రస్థాయి సిబ్బంది రైతులకు ఈ విషయంపై అవగాహన కల్పించి మండలంలో పనిచేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది కూడా ఆయా గ్రామాల రైతులకు దైవం జామ పంట సాగుపై అవగాహన కల్పించాలని ఈ విషయాన్ని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిడి సీనా రెడ్డి, ఎంపీడీవో కే.జలజాక్ష్మి, ఎనర్జీఎస్ ఏపీవో కే.నాగరాజు, ఈసీ సిహెచ్ కోటేశ్వరరావు, షేక్ సుభాని బాషా పాల్గొన్నారు.

## నేషనల్ ధోబి మహాసంగ్ జిల్లా అధ్యక్షునిగా కాకర్ల రాంబాబు ఏకగ్రీవం



ఒంగోలు, మేజర్‌న్యూస్: "నేషనల్ ధోబి మహాసంగ్" ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా ఒంగోలుకు కాకర్ల రాంబాబును ఏకగ్రీవంగా నియమిస్తూ "నేషనల్ ధోబి మహాసంగ్" జాతీయ అధ్యక్షులు అన్నవరపు నాగమల్లేశ్వరరావు చేతుల మీదగా నియామక పత్రాన్ని అందుకున్నారు. పల్నాడు జిల్లా, కోటప్పకొండలో రాష్ట్ర స్థాయిలో జరిగిన రజక ఆత్మీయ సదస్సులో కాకర్ల రాంబాబు నియామక పత్రం అందుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 26 లక్షల మంది ఉన్న రజకులకు జనాభా దామాషా ప్రకారం తమకు కేటాయించ వలసిన రాజ్యాధికారంలోని ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీ, స్థానిక సంస్థలలోని పదవులు, విద్యా, ఉద్యోగి, ఉపాధి అవకాశలల్లోతీవ్రంగా అన్యాయం జరుగుతున్నదని, తమకు న్యాయం జరగాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుల గణన వెంటనే చేపట్టాలని, రజకులకు వృత్తి పరంగా సబ్సీడి లోన్లు ప్రతి బడ్జెట్లో కేటాయించాలని, రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకు రావాలని, దేశంలో ఉన్నటువంటి 70 శాతం, రాష్ట్రలలో ఎస్సీలు గాను, కేవలం 30 శాతం రాష్ట్రాలలో మాత్రమే బి.సి.లుగా కొనసాగుతున్నామన్నారు. ఒకే దేశం - ఒకే ఎన్నిక అని చెప్పుకొనే బిసి ముసుగులో ఉన్నటువంటి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్ తో పాటు మిగిలిన రాష్ట్రాలల్లో ఉన్న రజకులందరినీ ఒకే ఎస్సీ రిజర్వేషను క్రిందకు తేవాలని అన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా రజకసంఘాల ఐక్యవేదిక వ్యవస్థాపకులు పాతపాటి అంజిబాబు, నేషనల్ దోభి మహాసంగు రాష్ట్ర అధ్యక్షులు , బాలయ్య, బాదుగుల శ్రీను, పూర్ణచంద్రరావు, లక్ష్మీనారాయణ, నేషనల్ ధోభి కలి మహాసంగ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కాకర్ల రాంబాబు, ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం షేక్ ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధి శివనాగరాజు పాల్గొన్నారు.

## 'ఆంధ్రాకి జగనే ఎందుకు కావాలంటే'లో ఎమ్మెల్యే కెపి




మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని 11వ వార్డు సచివాలయం పరిధి (తోట బజార్)19వ వార్డు బృందావన అపార్ట్మెంట్ సమీపం పార్కులో ఏర్పాటుచేసిన ఆంధ్రాకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమావేశానికి హాజరైన ప్రజలకు జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డుని ఆవిష్కరించారు. తదుపరి వార్డులో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వార్డులో ముఖ్య నాయకుడు చెన్నకేశవ స్వామి పాలకమండలి సభ్యుడు పెరుమాళ్ళ కాశీ సురేష్ ఇంట్లో ఏర్పాటుచేసిన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ, కౌన్సిలర్సు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధనుర్మాస వ్రత ప్రారంభం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో వేంచేసి యున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఈనెల 17వ తేదీ నుండి జనవరి 14వ తేదీ వరకు శ్రీ జనార్ధన స్వామి వారి ఏకవింశతి (21వ) వార్షికోత్సవ ధనుర్మాస పూజా మహోత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు మాటూరు లక్ష్మీ సుజాత,కోట సంధ్యా రాణి,ఆత్మూరి భవాని మరియు శ్రీ జనార్ధన స్వామి సేవా సమితి సభ్యులు శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం ఉదయం 10 గంటలకు ఆత్మూరి వాలేశ్వరరావు-భవానీ దంపతులు స్వామివారికి నవరసముల తో అభిషేకం నిర్వహిస్తారని తెలిపారు.జనవరి14న భోగి పండుగ సందర్భంగా గోదాదేవి కల్యాణం నిర్వహించబడుతుందని వారు పేర్కొన్నారు.

# యర్రగొండపాలెం మోజెష్ ది కస్టోడియల్ డెత్

## మేజిస్ట్రేట్రియల్ ఎంక్వయిరీ జరిపించాలి - జిల్లా కలెక్టర్‌కు దళిత నేతలు ఫిర్యాదు



ఒంగోలు, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్లో ఎస్సై, సిఐ చిత్రహింసలకు గురై మరణించిన మాదిగ యువకుడు మోజెష్ ది కస్టోడియల్ డెత్‌గా పరిగణించలని, ఈ మేరకు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌కు దళిత నేతలు నీలం నాగేంద్రరావు, చప్పిడి వెంగల్ రావు, సృజన్ మాదిగ, దుగ్గిరాల విజయ్ కుమార్ దారా అంజయ్య, తదితరులు శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లో పిర్యాదు చేశారు. యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్లో ఈ నెల 6వ తేదీన నాగిపోగు మోజేష్‌ను 19 సంవత్సరాల మాదిగ యువకుడిని కౌన్సిలింగ్ పేరుతో ఎర్రగొండపాలెం ఎస్సై రాజేష్ సిఐ మారుతీ కృష్ణలు తోడ పలుక్కొని ఖాకి కోటింగ్ ఇచ్చారన్నారు. కాన్స్టేబుల్ కావాలన్నా కలలు కన్నా తన కొడుకు తన కళ్ళ ముందే ఖాకి దూరాగానికి కాలిపోతుంటే కన్నా తండ్రి యోహాను కన్నీళ్ల పర్యంతం అయ్యాడన్నారు. తమ వేధింపుల వల్లన మోజేష్ పోలీస్ స్టేషన్ ఆవరణలోనే బలవన్మరణనికి పాల్పడితే ఐపీసి 306, ఎస్సీ ఎస్టీ యాక్ట్‌గా కేసు నమోదు చేయవల్సింది కానీ యర్రగొండపాలెం ఎస్సై, సిఐలు ఇద్దరు మోజేష్ బలవన్మమరణ ఘటనను క్రైమ్ నెంబర్ 199/2023 ఐపిసి 309 ఆత్మహత్యగా నమోదు చేసారన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎ విధంగా ఒక మనిషి మరణం సంబవించిన సిఆర్పిసి 176 కస్టోడియల్ డెత్ గా కేసు విచారణ జరిపించాలన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే ఆర్డీవో స్థాయి అధికారిచే విచారణకు ఆదేశించాలన్నారు. పోలీస్ స్టేషన్లో పోలీస్ వేధింపులతో మరణించి తొమ్మిది రోజులైనా నేటి వరకు ఎందుకు విచారణ కు ఆదేశించలేదని జిల్లా కలెక్టర్‌ను దళిత నేతలు ప్రశ్నించారు. మోజేష్ ది సాధారణ ఆత్మహత్య కాదని పోలీస్ అధికారుల వేధింపులచే జరిగిన అమానుషమైనా బలవన్మరమణి ఇది హత్యతో సమానమన్నారు. ఐపిసి 306 కూడా చట్ట ప్రకారం యావజ్జివ శిక్ష పడే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్‌కు దళిత నేతలు వివరించారు. స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే మార్కాపురం సబ్ కలెక్టర్‌చే మోజెస్ మరణ ఘటనపై విచారణకు ఆదేశించారన్నారు.

## న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

### లేకుంటే సర్కార్‌పై ఉద్యమం ఆగదు

### కలెక్టరేట్ వద్ద 36 గంటల ఆశ వర్కర్స్ ధర్నాలో నేతలు హెచ్చరిక



ఒంగోలు, మేజర్‌న్యూస్: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేంత వరకు ఉద్యమం ఆగదని ఆశవర్కర్స్ యూనియన్ నేతలు హెచ్చరించారు. కలెక్టరేట్ వద్ద చేపట్టిన ధర్నాకు ఆశ వర్కర్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు పరిశుద్ధం అధ్యక్షత వహించారు. ఆశవర్కర్ జిల్లా కార్యదర్శి పి.కల్పనా మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని 36గంటల నుండి కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా చేస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని ఆశా సమస్యలు పరిష్కారం చేయాలని యూనియన్ డిమాండ్ చేస్తుంది. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, సెలవులు, మెడికల్ లీవులు, మెటర్నటీ లీవులు, ఫోన్ వర్క్ రికార్డ్ వర్క్ ఏదో ఒకటే చేయించాలని, మరణించిన ఆశలకు 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని, తదితర డిమాండ్స్ పరిష్కారం చేయాలన్నారు. చేయని పక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. అనంతరం చర్చి సెంటర్లో మానవహారం చేశాము. తర్వాత డిఆర్ఓకి అర్జీ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘీభావంగా డైరీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు రాంబాబు, ఆల్ పెన్షనర్స్ యూనియన్ నాయకులు జి. శేషయ్య, ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పారా శ్రీనివాసరావు, పిటిడిఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర నాయకులు అయ్యప్ప రెడ్డి, మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ జిల్లా నాయకులు సిహెచ్ చిరంజీవి, మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ రాష్ట్ర నాయకులు తాళ్లూరు వెంకటేశ్వర్లు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు శ్రీరామ్ శ్రీనివాస రావు, ఐఎన్ టియుసి నాయకులు సురేష్ సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు జి. శ్రీనివాసులు పల్లాపల్లి ఆంజనేయులు, రామా శ్రీనివాసులు, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రమాదేవి, విజయ, పద్మ, అనూష, అరుంధతి, మరియమ్మ, నాగమల్లేశ్వరి, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు వికలాంగులకు దుప్పట్లు పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ వాసి గుంటూరు వెంకటేశ్వర్లు వారి సతీమణి దీపికల సహకారంతో విశ్వ వికాస భారతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఒంగోలులో చలితీవ్రత ఎక్కువగా ఉన్నందున వృద్ధులు, వికలాంగులు దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పోతులూరి శివబ్రహ్మ చార్యులు, వాలంటీర్ దేవరకొండ నరసింహ, ఒంగోలు నగర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు మోటే భాస్కర్, రాష్ట్ర క్రికెట్ ప్లేయర్, గటంనేని భువన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలులో ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ బ్రాంచ్ ప్రారంభం

ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశంలోని ప్రముఖ హెచ్ఎఫ్‌సిల్లో ఒకటైన ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ తన విస్తరణ ప్రణాళికల్లో భాగంగా ఒంగోలులో కొత్త శాఖను ప్రారంభించింది. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి 10వ శాఖ. మొత్తం మీద కంపెనీకి దేశవ్యాప్తంగా 200కు పైగా శాఖలు వున్నాయి. కంపెనీ స్థానిక కమ్యూనిటీకి విస్తృత శ్రేణి గృహ రుణాలు, గృహ అభివృద్ధి రుణాలు, కార్యాలయ ప్రాంగణం కోసం రుణాలు, గృహ ఈక్విటీ రుణాలు, లోన్ ఎగైనెస్ట్ ప్రాపర్టీ రుణాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీ విస్తరణ ప్రణాళికలపై ఐసిఐసిఐ హెచ్ఎఫ్సీ ఎండి, సిఈఓ అనిరుధ్ కమానీ మాట్లాడుతూ మా విస్తరణ వ్యూహంలో భాగంగా ఉత్సాహపూరితమైన హౌసింగ్ మార్కెట్‌ను కలిగి ఉన్న రాష్ట్రాలపై దృష్టి పెడుతున్నామన్నారు. నివాసితులు తమ కలల గృహాల కోసం విశ్వసనీయ ఫైనాన్సింగ్ పరిష్కారాలను చురుకుగా వెతుకుతున్నారు. మా పెరుగుతున్న నెట్వర్క్ విస్తరణ, తమ కలల గృహాలను సొంతం చేసుకోవాలనుకునే కస్టమర్లకు సేవ చేస్తుందని ఆశాభావంతో ఉన్నామని అన్నారు. ఈ నూతన శాఖ వేతన ఉద్యోగులు, స్వయం ఉపాధి నిపుణులతో సహా వివిధ ఆదాయ వనరులు కలిగిన వినియోగదారులకు విస్తృత శ్రేణి గృహ రుణ ఉత్పత్తులను అందిస్తుంది. ఐసిఐసిఐ హెచ్ఎఫ్సి వివిధ రకాలైన వినూత్న హెూమ్ లోన్ ఉత్పత్తులను కూడా అందిస్తుంది, ఇది వివిధ ప్రాపర్టీ రకాలను అందిస్తుంది. ఒంగోలు శాఖ షాప్ నెం 4, ఎ బ్లాక్, గుప్తా స్క్వేర్, 60 అడుగుల రోడ్ కర్నూల్ రోడ్, ఒంగోలు. ఈ బ్రాంచ్ సోమవారం నుండి శుక్రవారం వరకూ 1వ, 3వ శనివారం, ఉదయం 9:30 నుండి సాయంత్రం 5:30 వరకు తెరిచి ఉంటుందని తెలియజేశారు.

## నాలుగవ రోజు కొనసాగిన అంగన్వాడీల సమ్మె



గిద్దలూరు మేజర్‌న్యూస్: అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 12వ తేదీ నుండి చేస్తున్న నిరవధిక సమ్మె 4వ రోజు కొనసాగింది ఈ సందర్భంగా గిద్దలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మూడు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు గిద్దలూరు మండలం తాసిల్దార్ కార్యాలయం దగ్గర ఉన్న సచివాలయం దగ్గర వంటావార్పు కార్యక్రమం నిర్వహించి రోడ్డుపైనే భోజనం చేశారు. ఈ ధర్నాలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి అంగన్వాడీ కార్యకర్తల ఆయాల సమస్యలు అనేకమార్లు అధికారులు కలిసి మొరపెట్టుకున్న సమస్య పరిష్కరించకుండా కాలయాపన చేయడంతో విధి లేని పరిస్థితిలో అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు సమ్మె చేయాల్సి వచ్చిందని అన్నారు. ఈ సమ్మెకు మద్దతుగా డివైఎఫ్ఐ మాజీ గిద్దలూరు డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ఎర్ర రెడ్డి మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టీ.ఆవులయ్య డి తామస్ అంగన్వాడి యూనియన్ నాయకులు బి స్వర్ణ ఏ మున్నా విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 6న సిపిడబ్ల్యూఎస్ వర్కర్స్ రాష్ట్రస్థాయి సదస్సు

### పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎంపి నందిగం సురేష్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జనవరి 6వ తేదీన తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించతలపెట్టిన సిపిడబ్ల్యూఎస్ వర్కర్స్ రాష్ట్రస్థాయి సమావేశ పోస్టర్‌ను బాపట్ల ఎంపి నందిగం సురేష్ ఆవిష్కరించారు. గౌరవ అధ్యక్షులు వినకొండ రాజారావు తదుపరి ఆయన్ను కార్యక్రమానికి ఆహ్వానం పలికారు. రాష్ట్రంలో ప్రజలకు సురక్షితమైన మంచినీటి అందిస్తూ వివిధ స్కీములలో పనిచేస్తున్న వర్కర్లు అనేక సంవత్సరాలుగా భరోసా లేక అరకొర జీతాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు జనవరి ఆరో తారీకున తుమ్మలపల్లి కళాక్షేత్రం విజయవాడ నందు రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం దళారీ వ్యవస్థ లేకుండా చేసినందువల్ల రాష్ట్రంలో భరోసా లేని ఉద్యోగులంతా ఆప్కాస్‌లో చేర్చారని, అలాగే మా జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేయాలని, కార్మికుల ఆకాంక్షల మేరకు రాష్ట్రస్థాయిలో సమావేశ ఏర్పాటు చేస్తున్నట్లు యూనియన్ గౌరవాధ్యక్షుడు వినుకొండ రాజారావు ఆధ్వర్యంలో నేడు ఎంపీ గారు జనవరి 6న జరుగు ఆర్డబ్ల్యూఎస్, సిపిడబ్ల్యూఎస్ స్కీం వర్కర్ల యూనియన్ రాష్ట్ర సమావేశ పోస్టర్ ను నందిగం సురేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్, ఎస్, సి పి డబ్ల్యూ ఎస్ రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు రాయుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ బాబు, శ్యామ్ కృష్ణ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకురాలు కే. పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం




ఒంగోలు, మేజర్‌న్యూస్: మాంటిసోరి స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు ప్రకాశం జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని పాఠశాల కరస్పాండెంట్ సబరినాథ్ తెలియజేశారు. అవసరమైన ఆరోగ్య పరీక్షలను అందించడం, ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి అవగాహన పెంపొందించడం ద్వారా మా విద్యార్థుల శ్రేయస్సును ప్రోత్సహించడం ఈ ఆరోగ్య శిబిరం యొక్క ముఖ్య లక్ష్యమని కరస్పాం డెంట్ శబరినాథ్ తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో కంటి చూపు పరీక్షలు దంత పరీక్షలు నిర్వహించారు. ముందస్తుగా అనారోగ్య సమస్యలను గుర్తించడం ద్వారా వాటి నివారణ సులువు అవుతుంది. ఈ కార్యక్రమంలో కంటిచూపు పరీక్షలు కృష్ణ నేత్రాలయ హాస్పిటల్ సిబ్బంది, దంత పరీక్షలను హ్యాపీ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ కళ్యాణ్ వర్ధన్ నిర్వహించారు. కంటి చూపుకు సంబంధించిన జాగ్రత్తలను, కంటి చూపు మెరుగు పడటానికి తీసుకోవలసిన ఆహారపు అలవాట్ల గురించి కృష్ణ నేత్రాలయ హాస్పిటల్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి గారు విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. దంతాలను పరిశుభ్రంగా ఉంచుకునే పద్ధతులను దంత పటిష్టతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను హ్యాపీ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ కళ్యాణ్ వర్ధన్ విద్యార్థిని విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నూరుద్దీన్, వైస్ ప్రిన్సిపాల్ నరేష్ బాబు మరియు జూనియర్ రెడ్ క్రాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## వెంకటరామిరెడ్డిని కలిసిన బిళ్లా చెన్నయ్య



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ సచివాలయం ఏపీ సెక్రటేరియట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె. వెంకటరామిరెడ్డిని శుక్రవారం ఏపీ మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు బిళ్లా చెన్నయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వశాఖల్లో కాంట్రాక్టు పద్దతిన పని చేస్తున్న అన్నీ విభాగాల ఉద్యోగులను క్రమబద్దీకరించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బత్తుల వెంకట్రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎడ్లపల్లి చిన్న వెంకటరావును పరామర్శించిన ఓబుల్ రెడ్డి



పి.సి.పల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని మారెళ్ళ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎడ్లపల్లి చిన్న వెంకట రావు వారి సొంత పొలంలో ట్రాక్టర్‌తో వ్యవసాయం చేస్తూ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కిందపడి వెన్ను ఎముక విరిగినందున విజయవాడ రమేష్ హాస్పటల్లో ఆపరేషన్ చేయించుకుని తన సొంత ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని పీసీపల్లి మండల ప్రముఖ వ్యాపారవేత్త కడప ఓబుల్ రెడ్డి పరామర్శించి 10,000 ఎల రూపాయలు ఖర్చులునిమిత్తంఇచ్చిపరామర్శించారు.

## గంగమ్మ గుడికి అదనపు పూజారి నియామకం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన గుంటి గంగ భవాని అమ్మవారి పుణ్యక్షేత్రంలో భక్తుల సౌకర్యం కోస దేవదాయ శాఖ అధికారులు అదనపు పూజారిని నియమించారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు వారి యొక్క గోత్రనామాలు సహస్రనామాలు అర్చనలు అభిషేకాలు చేయుటకు ఇబ్బందిగా ఉండటంతో అదన పూజారి నియమించడం ఆలయ కమిటీ చైర్మన్ గురుబ్రహ్మంకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి కార్తీక్ మాట్లాడుతూ భక్తులు సౌకర్యం కోసం అర్చనలు శాస్త్ర నామాలు భక్తులకు చెప్పడం కోసం అదనపు పూజారిని నియమించడం జరిగిందని అన్నారు రికార్డ్ అసిస్టెంట్ కే శ్రీనివాస రావు, ఎంఎల్ఓ బి.నాగమల్లేశ్వర్ రెడ్డి, పులి బ్రహ్మారెడ్డి, పులి కృష్ణా రెడ్డీ, పూజారులు ప్రకాష్ రావు పాల్గొన్నారు.

## లోక రక్షకుడు 'యేసుక్రీస్తు'

దర్శి, మేజర్‌న్యూస్: లోక రక్షకుడు యేసు క్రీస్తు అని, సర్వ మానవాళికి శాంతి, సౌభ్రత్వం ప్రోబోదించిన మహనీయులు క్రీస్తు అని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. పొదిలి రోడ్డు లోని శ్రీ వెంకటేశ్వర కల్యాణ మండపంలో శుక్రవారం జరిగిన సెమి క్రిష్మస్ వేడుకలలో జిల్లాపరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఆమె తనయుడు మాజీ ఎమెల్యే శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ మాట్లాడుతూ తోటి వారి పట్ల శాంతి, ప్రేమ కరుణతో ఉండాలని క్రీస్తు కోరాడని అన్నారు. ఆయన మార్గం సర్వ మానవాళికి ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో యంపిపి గోళ్లపాటి సుధ రాణి, అచ్చయ్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ బాషా, మాజీ యంపిపి ఇత్తడి దేవదానం, పలువురు పాస్టర్‌లు పాల్గొన్నారు.

## సమాజవాది సభ్యత్వ నమోదు ప్రారంభించిన మేధ శ్రీనివాసరావు

బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: స్వతంత్ర భారతదేశంలో నేతాజీగా అభిమానుల చే గౌరవింపబడిన కీర్తిశేషులు ములాయం సింగ్ యాదవ్చే స్థాపించబడిన సమాజవాది పార్టీ , ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ అవిరళ కృషి తో దేశవ్యాప్తంగా బడుగు బలహీన దళిత మైనారిటీ వర్గాల అభ్యున్నతికి పాటుపడుతుందని, సమాజవాది పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం నాడు బాపట్ల జిల్లా కార్యాలయంలో ప్రారంభ సందర్భంగా బాపట్ల జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు తెలియజేశారు. పిడిఏ, వెనుకబడిన దళిత అల్పసంఖ్యాక, మహిళ, మరియు నిరుపేద అగ్రవర్ణాల అభ్యున్నతే ధ్యేయంగా అఖిలేష్ యాదవ్ కార్యక్రమాల రూపకల్పన మరియు అమలుచేస్తున్నారని త్వరలో ఆంధ్రప్రదేశ్ లో విస్తృత పర్యటనలు జరిపి సమాజవాది పార్టీ పటిష్టతకు గట్టి పునాది వేసే కార్యక్రమము రూపందు తోందని ఈ సందర్భంగా మేధ శ్రీనివాసరావు వెల్లడించారు.

# భారతీయ జనతా పార్టీ బూత్,శక్తి కమిటిల సమావేశం

గిద్దలూరు,మేజర్‌న్యూస్:భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పురంధే శ్వరి ,జిల్లా అధ్యక్షులు పీవీ శివా రెడ్డి గారి ఆదేశాల మేరకు గిద్దలూరు అసెంబ్లీ పరిది లో ఉన్న 6 మండల ల అధ్యక్షులు ,జిల్లా పదాధికారులు పాల్గొనడం జరిగింది ఈ సమావేశం లో ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాస రెడ్డి పాల్గొని త్వరలో అసెంబ్లీ,లోక్ సభ ఎన్నికలు జరగను న్నాయి కావున అందరూ మండల బీజేపీ అధ్యక్షులు కు త్వరగా బూత్ కమిటీ లు పూర్తి చేయాలని అధ్య క్షుల ను కోరడం జరిగింది ఈ సమావేశం లో కంచి పల్లి,దిగువ మెట్ట గ్రామాల ప్రజలు సుమారు 100 మంది గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపి సెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో



భారతీ య జనతా పార్టీ లో చేరడం జరిగింది, ఈ కార్య క్రమం పట్టణ బీజేపీ అధ్యక్షు లు అపి సెట్టి ఉదయ్ శంకర్ అధ్యక్షత న జరిగింది, ఈ మీటింగ్ లో జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాస రెడ్డి గారు మాట్లాడుతూ కేంద్రం ప్రవేశ పెట్టిన పథకాలు పేదల పేదరికం లేని భారత్ కావాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి ఆశయం అని కావున కేంద్ర పథకాలు అయిన ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం ద్వారా రైతుల కు ప్రతి సం రం 6000 రూపాయలు ఇస్తుంది అని, జల జీవన్ యోజన ద్వారా ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇస్తున్నారు అని,ఆయుష్ మాన్ భారత్ కార్డ్స్ ద్వారా ప్రతి పేద కుటుంబం సం రానికి 5 లక్ష ల ఉచిత వైద్యం కల్పించడం జరిగింది అని,విశ్వకర్మ కౌసల్య యోజన పథకం ద్వారా 18 రకాల చేతి వృత్తులు చేసే వారికి ట్రైనింగ్ లో 500,తరువాత వారి పరికరాలు కొనుగోలుకు 15000 ఇస్తారు అని తరువాత బ్యాంక్ లోన్ ద్వారా 100000 లోన్ సౌకర్యం ఉంది .

## గొరిగపూడి,ఓలేరు లలో వికసిత భారత్ సంకల్ప యాత్ర

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను దేశంలోని అన్ని గ్రామాల ప్రజలకు తెలియజేయుటకు భారత ప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ సంకల్ప భారత యాత్ర పేరుతో డిజిటల్ వీడియో చిత్ర ప్రదర్శన రూప కల్పన చేసి దేశంలోని అన్ని గ్రామాలకు ప్రసార రథాన్ని పంపించడం జరిగిందని నోడల్ అధికారి ఊహారాణి అన్నారు.భట్టిప్రోలు మండలం నందు ఓలేరు, గొరిగపూడి గ్రామపంచాయతీల పరిధిలో వికసిత సంకల్ప భారత యాత్ర కార్యక్రమం నోడల్ అధికారి ఆధ్వర్యంలో పంచాయతీ ఆవరణంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశానికి భట్టిప్రోలు మండల ఇ ఓ పి ఆర్ డి.టి ఊహా రాణి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు కార్యదర్శిలతో పాటు భట్టిప్రోలు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు నాదెళ్ల ప్రభాకర రావు ఐలవరం ఎంపీటీసి,భట్టిప్రోలు మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి మురుగుడు శ్రీనివాసరావు,గ్రామ వార్డు సభ్యులు, మండల స్థాయి అధికారులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగినది.

## ప్రభుత్వ ఉద్యోగులు ఆరోగ్యకరమైన వాతావరణంలో విధులు నిర్వహించేలా చర్యలు

బాపట్ల,మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉద్యోగులు ఆరోగ్యకరమైన వాతావరణంలో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం శుక్రవారం కలెక్టరేట్లో జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఉద్యోగులు వినతి పత్రాల ద్వారా మా సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులంతా తమ విధులపట్ల దృష్టి సారించి, ఇష్టంగా పనిచేస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఈ విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు. ఉద్యోగుల సమస్యలు క్షేత్రస్థాయిలోనే పరిష్కరించే దిశగా అధికారులు తీసుకోవాలని సూచించారు. ఉద్యోగులు సమర్థంగా విధులు నిర్వహించేలా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రతినెల



మూడో శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ సెల్ జరుగుతుందని, ఉద్యోగులు ఎవరైనా ధైర్యంగా తమ సమస్యలు చెప్పుకోవచ్చన్నారు. ఉద్యోగుల సర్వీస్ విషయాలలో ప్రభుత్వం కల్పించే ప్రయోజనాలను వారికి ఎప్పటికప్పుడు అందేలా పర్యవేక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ కె.గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి...జె.సి. శ్రీనివాసులు

పెద్ద దోర్నాల, మేజర్ న్యూస్: పట్టణంలోని బొగ్గరపు సత్యమ మ్మ కళ్యాణ మండపము శుక్రవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ కే శ్రీనివాసులు మరియు సబ్ కలెక్టర్ సేతు మాధవన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి రాగానే చిత్తశుద్ధితో వాటిని పరిశీలించి ఆ పనుల యొక్క స్థితిని బట్టి త్వరగా పూర్తిచేయాలనితెలిపారు.అదేవిధంగా ఆ పనుల యొక్క పురోగతిని సైతం సంబంధిత అధికారులకు ఎప్పటి కప్పుడు తెలియజేయాలనిసూచించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ యొక్క సమస్యలపై ముఖ్యంగా భూ సమస్యలు మరియు గ్రామాలలో ఉన్న మౌలిక వసతుల సమస్యలపై జెసికి వినతులను అందజేశారు. అర్జీదారులకు వారు ఇచ్చేటు



వంటి అర్జీలకు నెంబర్లను కేటాయించి రసీదులను సైతం ఇచ్చి ఏ శాఖకు సంబంధించిన అర్జీలను వారికి చేర్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా దోర్నాలలో ఏర్పాటు కాబోయే నేషనల్ హైవే రోడ్డులో భూములు కోల్పోవు రైతులు తమ యొక్క సమస్యను పరిష్కరించాలని జెసికి వినతి పత్రం అందజేశారు.

## ఐక్య ఉద్యమాల ద్వారా దేనినైనా సాధించవచ్చు: జెల్ది భాగ్యశ్రీధర్

బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి ,హెల్పర్లు, ఆశా వర్కర్లు వారి ప్రధాన మైన పెండింగ్ సమస్యలపై డిసెంబర్ 7వ తేదీన ఏఐటియుసి ,సిఐటియు, ఐఎఫ్టియు యూనియన్లు జాయింట్ యాక్షన్ గా ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ తెలిపారు. ఈ సందర్భంగా శామ్యూల్ మాట్లాడుతూ బాపట్ల పట్టణంలోని ధర్నా చేస్తున్న అంగన్వాడి,హెల్పర్లు ,ఆశా వర్కర్లు దగ్గరకి వెళ్లి ప్రభుత్వం మూడు యూనియన్లను ఈనెల 11 వతేదీన కార్మిక నాయకుల్ని చర్చలకు ఆహ్వానించి మాట్లాడిన తర్వాత సమస్యలు కొన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, ప్రధానమైనటువంటి వేతన పెంపుదల, వర్కర్ల ఉద్యోగ భద్రత, కనీస వేతనం అమలు విషయమై ప్రతిష్టంబన జరిగినదన్నారు. ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితుల్లో 12 వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా మూడు ప్రధాన కార్మిక సంఘాలైన ఏఐటియుసి, సిఐటియు,



ఐఎఫ్టియు జాయింట్ యాక్షన్ గా నిరవధిక సమ్మె చేస్తున్నటువంటి పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నదన్నారు. అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ గుదే రాజారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్నటువంటి ధర్నాకి తాము ఎల్లప్పుడూ కూడా సంపూర్ణ మద్దతు తెలుపుతామని అన్నారు. రాష్ట్రంలో గత మూడు రోజుల నుండి నిరవధికంగా ఆశా వర్కర్లు అంగన్వాడీలు హెల్పర్లు ధర్నా చేస్తున్న ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదన్నారు.

## నూతన ప్రాక్టీస్ కార్యాలయం ప్రారంభోత్సవం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ఆఫీసర్స్ క్లబ్ ఎదురుగా ఆంధ్ర భోజనం హొటల్ పక్కన నూతనంగా కార్యాలయ ప్రవేశానికి అతిరథ మహారధులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా రిబ్బన్ కటింగ్ చేశారు గోరుముచ్చు సంతన్ కుమార్ పూర్వపు గుంటూరు బార్ అధ్యక్షులు, కేక్ కటింగ్ నిర్వహించిన వారిలో భీమా లీలా కృష్ణ బాపట్ల బార్ అధ్యక్షులు, భాష సీనియర్ న్యాయవాది, జల్లి విల్సన్ మాజీ ఎమ్మెల్సీ, తన్నీరు సింగరకొండ సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, కళ్ళం హరినాద్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు సీనియర్ న్యాయవాది, వేగేశన నరేంద్ర వర్మ బాపట్ల టిడిపి ఇంచార్జ్, మాడా సుబ్రహ్మణ్యం తెలుగుదేశం పార్టీ నాయకులు, జెల్ది భాగ్య శ్రీధర్ సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు, బి ఎస్ ఆర్ యాదవ్, మోదుగుల బసవన్నా రెడ్డి, మస్తాన్ బెగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల ధర్నాకు టిడిపి, జనసేన మద్దతు

బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్:బాపట్ల పట్టణం పాత బస్టాండ్ సెంటర్ వద్ద ఆశ వర్కర్లు చేస్తున్న న్యాయపరమైన డిమాండ్లకు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు కలసి వెళ్లి వారికి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ కోఆర్డినేటర్ నామన శివన్నారాయణ మాట్లాడుతూఆశ వర్కర్లకు కనీస వేతనం అమలుతో పాటు ఒకేసారి వేతనం చెల్లింపు జరగాలని తెలిపారు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద 5లక్షలు, పింఛన్ రూ.10వేలు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ మెడికల్, మీటర్నిట్ సెలవలు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, జనసేన సైనికులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి వేడుకలు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తెలుగు వారి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి,అశులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చికస్మరణీయులని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు.శ్రీరాములు 71వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కేంద్రమైన భట్టిప్రోలులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాల యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీరాములు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించిన వారిలో తమ్మన రమేష్ బాబు,కుక్కల తదితరులు ఉన్నారు.